ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 04.07.2025 | సంపుటి : 11 సంచిక : 346 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370









## వందేళ్ల అవసరాలకు రూట్‌మ్యాప్

### రైజింగ్ - 2047 డాక్యుమెంటును డిసెంబర్ 9 ఆవిష్కరిస్తాం: సీఎం రేవంత్

### పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

తయారీ రంగంలోనే ఎక్కువగా అభివృద్ధి : మంత్రి శ్రీధర్‌బాబు

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే మా పోటీ ఉంటుంది
- ప్రముఖ ఆభరణాల కంపెనీ మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

**రంగారెడ్డి(జనంసాక్షి):** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు మిగతా 2లో..



## హైదరాబాద్‌కు ఏఐసీసీ చీఫ్ ఖర్గే

హైదరాబాద్‌కు చేరుకున్న మల్లికార్జున ఖర్గేకు స్వాగతం పలుకుతున్న సీఎం రేవంత్

ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన సీఎం రేవంత్ తదితరులు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు మిగతా 2లో..



## అంగన్వాడీ హెల్పర్లకు తీపికబురు

### వారి ప్రమోషన్ వయసును 45 నుంచి 50 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో అంగన్వాడీ హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కోసం గరిష్ఠ వయోపరిమితిని పెంచింది. హెల్పర్‌కు ప్రమోషన్ వయసును 45 నుంచి 50 ఏళ్లకు పెంచుతూ మహిళా శిశుసంక్షేమశాఖ నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని 4,322 మందికి ప్రయోజనం కలగనుంది. ఈ అంశానికి మిగతా 2లో..

## మిగులు జలాలివ్వండి

### ఏపీ సీఎం చంద్రబాబు



**కుప్పం(జనంసాక్షి):** తెలంగాణలోగోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి మిగతా 2లో..

### గ్రూప్-1 అవకతవకలపై హైకోర్టులో పిటిషన్లు..

## విచారణ నేటికి వాయిదా



### ఎలాంటి అక్రమాలు జరగలేదని ధర్మాసనానికి వివరించిన టీజీపీఎస్సీ



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు మిగతా 2లో..

## మూడోసారి అర్వింద్ విచారణ



### ఫార్ములా-ఈ రేస్ కేసులో సుధీర్ఘంగా ప్రశ్నించిన ఏసీబీ అధికారులు

**హైదరాబాద్(జనంసాక్షి):**ఫార్ములా–ఈ రేస్ కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ విచారణ ముగిసింది. ఈ కేసులో ఏసీబీ బుధవారం ఆయనకు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.దీంతో ఆయన విచారణకు హాజరయ్యారు. ఏ2గా ఉన్న ఆయన్ను ఏసీబీ అధికారులు 6 గంటలపాటు కేటీఆర్, బీఎల్‌ఎన్ రెడ్డి వాంగ్మూ లం ఆధారంగా ప్రశ్నలు వేశారు. హైదరాబా ద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా–ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరు ద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఎఫ్‌ఈవో తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీస్తోంది.

## బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళ్తామన్న సీఎం హామీ ఏమైంది?



- ఈ విషయమై కాంగ్రెస్ బీసీ నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్(జనంసాక్షి):**బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి–బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేదం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురా వాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని మిగతా 2లో..



## పదేళ్లపాటు బీసీలు గుర్తుకురాలేదా?

### బీసీ రిజర్వేషన్లపై కవిత లేఖ రాయడం హాస్యాస్పదం: మహేశ్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్(జనంసాక్షి):**ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శిం చారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని అన్నారు. మిగతా 2లో..

## హ్యామ్ రోడ్ల నిర్మాణంతో మారనున్న తెలంగాణ రూపురేఖలు



### రహదారుల అభివృద్ధిలో రోల్‌మోడల్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం : మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**రోడ్ల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండేలా చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం అధికారులతో సమీక్ష అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. హ్యామ్ పద్ధతిలో రోడ్ల నిర్మాణాలను మూడున్నరేళ్లలో పూర్తి చేస్తామన్నారు. వాటిని 15 ప్యాకేజీలుగా విభజించినట్లు చెప్పారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. "రోడ్డు ప్రమాదాల్లో భారతదేశం ప్రపంచంలో తొలిస్థానంలో ఉంది. మన దేశంలో తెలుగురాష్ట్రాలు ముందున్నాయి. రోడ్డుభద్రతపై దృష్టి సారించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా చెప్పారు. భారాస ప్రభుత్వం చివరి ఐదేళ్లలో రోడ్ల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. మేం రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్‌స్పాట్లు గుర్తించి మరమ్మతులు చేపడుతున్నాం. ముందు 4 లైన్లు అనుకున్న ఆర్ఆర్ఆర్‌ను 6 లైన్లుగా నిర్మించనున్నారు. డీపీఆర్‌ను 6 లైన్లుగా మార్చడం వల్లే టెండర్ల ప్రక్రియలో ఆలస్యం అవుతోంది"అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్(జనంసాక్షి):**రుతుపవన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో భారీ మిగతా 2లో..



## కేసీఆర్‌కు అస్వస్థత

### అత్యుత్తమ చికిత్స అందించండి: సీఎం రేవంత్

**హైదరాబాద్(జనంసాక్షి):**భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో అస్వస్థతకు గురయ్యారు. వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వెళ్లారు. కేసీఆర్‌కు వైద్యులు పలు పరీక్షలు చేస్తున్నారు.ఆయన వెంట సతీమణి శోభ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ వెళ్లారు. గతంలోనూ కేసీఆర్ యశోద ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు.కాగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ మిగతా 2లో..



## ఇండోనేసియాలో విషాదం

### నీట మునిగిన ఫెర్రీ.. 38 మంది గల్లంతు

**బాలీ(జనంసాక్షి):**ఇండోనేసియాలోని బాలి సమీపంలో 65 మందితో ప్రయాణిస్తున్న ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. వీరిలో నలుగురు మృతి చెందగా.. 38 మంది గల్లంతయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..తూర్పు జావాలోని కేటాపాంగ్ పోర్టు నుంచి బాలిలోని గిలిమనుక్‌కు ఈ ఫెర్రీ ప్రయాణిస్తుంది. బయలుదేరిన 30 నిమిషాలకే ఈ ప్రమాదం జరిగింది. ఇందులో 53 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో పాటు మిగతా 2లో..

## వ్యాక్సిన్లు సురక్షితమే



### ఇది శాస్త్రీయంగా రుజువైంది.. సీరం ఇన్‌స్టిట్యూట్ వివరణ

### ఆకస్మిక గుండెపోటుకు టీకాలతో సంబంధం లేదు

### ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా

### వ్యాక్సిన్లపై సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బయోకాన్ చీఫ్ కౌంటర్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కొవిడ్ వ్యాక్సిన్‌లపై మరోసారి ఆందోళనలు నెలకొంటున్న వేళ ప్రముఖ టీకాల తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా స్పందించింది.వ్యాక్సిన్లు సురక్షితమేనని, శాస్త్రీయంగానూ రుజువైందని స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలకు మధ్య సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే రెండు సమగ్ర అధ్యయనాల్లో తేలిన విషయాన్ని గుర్తుచేసిన సీరమ్.. వాటిని ధ్రువీకరిస్తున్నామని పేర్కొంది. కర్ణాటకలోని హాసన్ జిల్లాలో గుండె సంబంధిత సమస్యలతో ఇటీవల నెల రోజుల వ్యవధిలోనే 20 మంది మరణించడాన్ని కొవిడ్ టీకాతో ముడిపెడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళనలకు దారితీశాయి. వీటిపై కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే స్పష్టతనివ్వగా తాజాగా ఎయిమ్స్ వైద్యులు కూడా టీకాల పనితీరుపై మాట్లాడారు. "ఆకస్మిక గుండెపోటు కారణంగా యుక్తవయసువారు చనిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటిపై ఇప్పటికే అధ్యయనాలు జరిగాయి. భారతీయ వైద్య పరిశోధన మండలి ఎయిమ్స్ ఆధ్వర్యంలో జరిగిన రెండు సమగ్ర అధ్యయనాల్లో ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలకు సంబంధం మిగతా 2లో..

## మాది అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం



### దేశంలో 2500 పార్టీలున్నాయి :మోదీ

### విస్తుపోయిన ఘనా ఎంపీలు

### ప్రధాని మోడీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

### రాబోయే ఐదేళ్లలో ఇరుదేశాల మధ్య రెట్టింపు వాణిజ్యం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్‌– ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మిగతా 2లో..




## కేవలం చదువుకోవాలనుకుంటేనే అమెరికాకు రండి

### ఇక్కడికి వచ్చి చదువును వదిలేయడం.. క్యాంపస్‌లను ధ్వంసం చేయడం వంటివి చేయకూడదు

### విద్యార్థి వీసా దరఖాస్తులను ప్రారంభించిన అగ్రరాజ్యం

**వాషింగ్టన్(జనంసాక్షి):**విదేశీ విద్యార్థులు చదువుకొనేందుకు వీసా దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించినట్లు అమెరికా ప్రకటించింది.ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని.. కానీ, అభ్యర్థులు ఒక్క విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలని హెచ్చరించింది. ఈమేరకు విదేశాంగ శాఖ ప్రతినిధి మిగ్నాన్ హౌస్టన్ కీలక ప్రకటన చేశారు. "మా విద్యార్థి వీసా అప్లికేషన్లు అందుబాటులోకి వచ్చాయి. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోండి. కానీ, వారికి ఒక్క విషయం అర్థమయ్యేలా చెప్పాలనుకొంటున్నాం. వారు ఎందుకైతే అప్లికేషన్ పెట్టుకొన్నారో దానికే ఆ వీసాను వాడుకోవాలి. అంతేకానీ.. ఇక్కడికి వచ్చి వారు చదువును వదిలేయడం.. క్యాంపస్‌లను ధ్వంసం చేయడం వంటివి చేయకూడదు.మా ప్రభుత్వం ప్రతి నిర్ణయం మిగతా 2లో..

# ముందునుంచీ ప్రజల మనిషినే..

**సమస్యల పరిష్కారం కోసం నాదగ్గరకు వస్తారు**

**నాబిడ్డ రాజకీయం గురించి ఆమె అభిష్టానికే వదిలేశాం**

**పేదలు, బీసీల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా**

**కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక**

**మీనాక్షి నటరాజన్ ముందుకు కొండా దంపతులు**



**హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) :** తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మినాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మినాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకో వచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, మురళీ కాంగ్రెస్ ఇంచార్జీ మినాక్షి నటరాజన్ తో భేటి అయ్యారు. తన వ్యాఖ్యలపై ఇంచార్జీ కి వివరణ ఇచ్చారు. ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కి 16 పేజీల లేఖ సమర్పించారు.

# ఆలయాల్లో విగ్రహాలు, ఆభరణాల చోరీ

**వరుస దొంగతనాలపై పోలీసుల నజర్**

**వలపన్ని ఇద్దరిని పట్టుకున్న పోలీసులు**





**హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) :** ఆలయాల్లో విగ్రహాలను, ఆభరణాలను చోరీ చేసే ముఠాను పట్టుకున్నారు. అక్కడ ఉన్న పంచలోహ విగ్రహాలు.. బంగారు ఆభరణాలువీరు చోరీ చేస్తారు. పోలీసులకు దొరక కుండా తప్పించుకుని వెళ్లిపోతారు. ఇలా చోరీ చేసిన విగ్రహాలను ముంబై, చెన్నై స్మగ్లర్లకు అమ్మేస్తున్నారు. వరుసగా చోరీలు జరుగుతుండడంతో సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేయడంతో నిందితులు పట్టుబడ్డారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో వరుసగా జరుగుతున్న చోరీల కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. దాదాపు ఫిబ్రవరి నుంచి నిన్న మొన్నటి వరకు ఆలయాల్లో జరుగుతున్న చోరీలు పోలీసులను కలవరపాటుకు గురిచేశాయి. ఎంతగా దర్యాప్తు చేస్తున్నా.. దొంగలు పట్టుబడలేదు. కానీ సాంకేతిక ఆధారాలు, ఇతర అంశాలను ఆధారం చేసుకుని చివరకు కేసును ఛేదించారు.. ఈ కేసులో ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.5,36,300 విలువైన పంచలోహ విగ్రహాలు, ఇతర బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వరుసగా దేవాలయాల్లో చోరీలు పాల్పడుతున్న నిందితులను ఆంధ్రకు చెందిన పాత నేరస్తులని అధికారులు తేల్చారు. ఈ దొంగలు ఇద్దరిని కే. శివానంద, షేక్ హమ్ షరీఫ్‌గా పోలీసులు గుర్తించారు. నిందితులు కర్నూల్, ప్రకాశం జిల్లాలకు చెందిన వలస కార్మికులని చెబుతున్నారు. ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆలయాలపై చోరీలకు పాల్పడ్డట్లు తెలిపారు. శివానందపై గతంలో కాజీపేట్, మీర్‌పేట్, నాగోల్ పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు నమోదై ఉన్నాయి. ఫిబ్రవరి 27 నుండి జూన్ 30 మధ్య కాలంలో యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని ఆరు ఆలయాల్లో చోరీలు చేశారని విచారణలో తేలింది. దొంగతనం చేసిన తర్వాత విగ్రహాలను ఉప్పల్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి శివకుమార్‌కు అమ్మేశారు.. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఆలయాల నుంచి దొంగిలించిన పంచలోహ విగ్రహాలను చెన్నై, ముంబైలోని స్మగ్లర్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. అటు నుంచి విదేశాలకు కూడా ఈ పంచలోహ విగ్రహాలు వెళ్తున్నాయని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా

# తూప్రాన్‌లో రక్తదాన శిబిరం

**రక్తదాతలను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా**





**తూప్రాన్ (జనంసాక్షి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి లు మాట్లాడుతూ అన సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేసి అభినందించడం జరిగింది. రక్తదాతలు ప్రాణదాతలే అని తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, ఐవిఎఫ్ కోశాధికారి కొడిప్యాక నారాయణ,ఐవిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్త,ఐవిఎఫ్ యువజన విభాగం అధ్యక్షులు నీల ప్రవీణ్,మండల అధ్యక్షుడు కొడిప్యాక నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ఉప్పల అశోక్,కోశాధికారి మాలే సంతోష్ కుమార్,కామారెడ్డి ఐవి ఎఫ్ సమన్వయ కర్త ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

**స్టూడెంట్స్ బాగు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠాలు చదివించారు. విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తి పెరిగేలా, అభ్యసనా సామర్థ్యాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం అదనపు సమయం కేటాయించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్, పిల్లలను చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, కేంద్రంలో చిన్నారుల నమోదు సంఖ్య, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అంగన్ వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యం, మాతృ ఆరోగ్యంపై పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్‌వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలని సూచించారు. అంగన్ వాడి సెంటర్ నుండే బాల్యం బలోపేతం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపిడిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ మృతి

**సిద్ధిపేట, జూలై3 (జనంసాక్షి) :** సిద్ధిపేట జిల్లాలోని చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ మృతి చెందాడు. అర్ధరాత్రి లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్సై రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆయన్ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు ముగించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై రాజేశ్వర్ స్వస్థలం సంగారెడ్డిలోని చాణక్యపురి కాలనీ. వారం రోజుల క్రితమే హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. 1990లో ఆయన పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## ఇందిరా సౌర గిరిజల వికాస పథకాన్ని

# సమర్థవంతంగా అమలు చేయండి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ బ్యూరో,జూలై 3 (జనం సాక్షి) :** జిల్లాలో ఇందిరా సౌర గిరిజల వికాస పథకంను విజయవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పీవో) కుష్బూ గుప్తా,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పథకం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఉచితంగా బోర్లు తవ్వించి,సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం లభించడంతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు.గిరిజన గ్రామాల్లో వ్యవసాయ అవసరాల కోసం నీటి వనరుల అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందని,ప్రతి హబిటేషన్‌కు తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పథకం అమలులో భాగంగా, మండల స్థాయిలో ఎంపీడీవో అధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని,అలాగే నియమ నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తా మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని, కమిటీలు అర్హులను గుర్తించి వారికి తగిన పరికరాలు అందజేయాలన్నారు. సాగునీటి సదుపాయం కలిగిన రైతులు వాణిజ్య పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎఫ్ఓ నాగిని భాను,జడ్పి సీఈఓ గోవింద్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,ఉద్యాన వన శాఖ అధికారి రమణ,ఎంపీడివో లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి జూలై 3 (జనంసాక్షి) :** విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. శివ్వారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు కార్డులు జారీ చేయాలని చేశారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వర్ష విపత్తును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, జూలై 03(జనంసాక్షి) :** జూలై, ఆగస్టు మాసాలలో జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జిల్లా ప్రజల అప్రమత్తంగా ఉంటూ అధికారులు సూచనలు సలహాలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 61గ్రామాలు వరద ముంపు గురి అయ్యే అవకాశం ఉందని, 970 శిదిలావస్థ లో ఉన్న ఇండ్ల కుటుంబాల యజమానులను అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు భారీ వర్షాల సందర్భంగా వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రమాద స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 800 చెరువులు ఉండగా 13 చెరువుల పెద్దవి ఉన్నాయని, నీటి ప్రవాహంతో నిండిన చెరువులను ముందస్తుగా గమనించడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుత వర్షాకాలంలో లోతట్టు గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో ఉండే పరిస్థితి ఉండడంతో వారికి సరిపడా నిత్యవసర సరుకులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచుతున్నామని, అధికారులు మొదటి హెచ్చరిక చేయగానే ఆయా గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి 24 గంటల పాటు అధికారులు విధులు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రమాద పరిస్థితిలో ఉన్న 30 గ్రామాల ప్రజలకు రిస్క్ జాకెట్లను పంపిణీ చేయడంతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచి నాలుగు బోట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన సమావేశంలో

# మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, జులై 3 (జనంసాక్షి) :** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం సమీక్ష సమావేశంలో కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మేళనం ఘనంగా నిర్వహించడానికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే హాజరవుతారని,ఈ సమావేశం విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు ఏకం కావాలని, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇది ఒక పెద్ద దిక్సూచి అవుతుందని కార్మిక శాఖ మంత్రి తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
4 జూలై 2025
తెలంగాణ

# కేంద్ర హోంమంత్రి అవాకులు.. చెవాకులు



29 జూన్ 2025న నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డ్ ఆవిష్కరణకు విచ్చేసిన కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి రాష్ట్రాన్ని మావోయిస్టుల కేంద్రంగా మార్చొద్దని ఒక రకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లుగా ప్రకటన వచ్చింది. దీని మూలంలోకి వెళితే మావోయిస్టు పార్టీ అనేది కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా అది వామ పక్ష ఉగ్రవాద పార్టీ అసలే కాదు. ఆ పార్టీపై 1992 నుంచి అమలవుతున్న నిషేదం కూడా ప్రజాస్వామ్య బద్దమైనది కాదని చెప్పి దేశ వ్యాప్తంగా మేధావులు, హక్కుల సంఘాలు ఆందోళనను కొనసాగిస్తూనే ఉన్నాయి. ఒక వైపు మావోయిస్టు పార్టీ రాజ్యాంగాన్ని విశ్వాసంలోకి తీసుకోకుండానే రాజ్యాంగం ప్రజలకు న్యాయం చేసే స్థితిలో లేదని విప్లవ భావాలతో ఒక శాస్త్రీయమైన ఆచరణతో నిజమైన దేశభక్తులుగా ప్రజల కోసం తమ విలువైన ప్రాణాలను త్యాగం చేస్తూ ఇప్పటికే 1600లకు పైగా రక్తతర్పణం చేసిన చరిత్ర దానిపై ఉన్నది. ఆ పార్టీ 10 రాష్ట్రాలలో 175 జిల్లాలలో ప్రజల్ని ప్రభావితం చేసిందని అది దేశ జనాభా లో 35% ఉన్నదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఎక్కడైనా సరే ఏ ప్రభుత్వమైనా సరే వారు ప్రజల కోసం పోరాటం చేయడం లేదనే అంశంపై చర్చకు సిద్ధపడే అవకాశాలు ఉన్నాయా? వాళ్ళకు బలమున్నా లేకపోయినా వాళ్ళ దృష్టిలో వచ్చిన సామాజిక సమస్యలన్నింటిపై తమ వైఖరిని ప్రకటిస్తూనే తమకు వీలైన చోట్ల ప్రజలతో ఉద్యమాలు కొనసాగించి అనేక విజయాలు సాధించిన చరిత్ర దానికి ఇప్పటికి ఉన్నది. అందుకే 2004లో కూడా తప్పనసరి పరిస్థితై వైఎస్ఆర్ ప్రభుత్వం శాంతి చర్చలు జరిపిన పరిస్థితి కూడా ఉన్నది. దేశవ్యాప్తంగా ఉన్న మెజారిటీ మేధావులు అది ఒక విప్ల పార్టీ అని దానితో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని దానితో కొంత హింసాత్మక ఘటనలకు మనం నిరోధించగలమనే ఉద్దేశ్యంతో చర్చలకు ప్రాధాన్యత ఇచ్చే వైఖరి కొనసాగుతూ వస్తున్నది. ఈ చరిత్రనంతా పక్కకు పెట్టి రాజ్యాంగాన్ని పక్కన పెట్టిన బిజెపి పార్టీ బాబ్రీ విధ్వసంలోనైనా గుజరాత్ మారణకాండలోనైనా ముజఫర్ నగర్ అత్యాచారకాండలోనైనా, కాందమాల్ ఒరిస్సా క్రైస్తవులపై దాడిలో నైనా ఎక్కడ కూడా రాజ్యాంగం అమలులో ఉన్నదనే విషయాన్ని మరిచి ఏకపక్ష హత్యాకాండతో దేశం భయపడేలాగా ముఖ్యంగా మైనార్టీ మతస్తులు చాలా చాలా భయం భయంగా ఇప్పటికి భయపడుతూ బతుకుతున్న పరిస్థితి కల్పించింది ఎవరో మనందరికి తెలిసిందే కదా. ఈ నేపథ్యంలో మన దేశంలో ఉన్న సహజ వనరులన్ని కాపాడే బాధ్యతను అదే విధంగా భూస్వాముల దగ్గర ఉన్న వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచే బాధ్యతను అది తన కర్తవ్యంగా భావించింది. అది తెలంగాణ పోరాటంలో జగిత్యాల సరిసిల్లా రైతాంగ పోరాటంలో దున్నే వానికి భూమిని అందేలా ప్రయత్నాలు చేసింది. ఆ తర్వాత వచ్చిన నిర్బంధంలో ఆ పోరాటం కాస్త దండకారణ్యానికి కేంద్రంగా మారడంతో అది ఒక దశాబ్ద కాలం పాటు 80 నుండి 90 వరకు తన నిర్మాణాలను బలోపేతం చేసుకోవడంలో కొనసాగింది. 90 తరువాత వచ్చిన నూతన ఖనిజ చట్టాల నేపథ్యంలో దండకారణ్యంలో కనుక్కున్న అన్ని ఖనిజాలను కార్పొరేట్లకు అప్పగించాలని ఒక అణచివేత యుద్ధం 92 నుంచే ప్రారంబించబడింది. అందులో భాగంగానే జనజాగరణ అభియాన్ పేరుతో హత్యాకాండ, అణచివేత కొనసాగి 2005లోకి వచ్చే సరికి సల్వాజుడుం రూపం తీసుకున్నది. ఆ తరువాత 2009లో వచ్చిన ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో వచ్చిన ఆపరేషన్ సమాధాన్ అనేక మంది ఆదివాసీలను, ఉద్యమకారులను హత్య చేస్తూ వస్తున్నది. అయినప్పటికి కార్పొరేట్లకు ఖనిజ సంపదను అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. చివరికి ప్రభుత్వాలే కార్పొరేట్లు, కార్పొరేట్లే ప్రభుత్వాలుగా పరిస్థితి మారిపోయింది. దీన్ని దాచిపెట్టిన ప్రభుత్వాలు ఆదివాసీలే మావోయిస్టులు, మావోయిస్టులే ఆదివాసీలుగా ప్రచారం చేశారు. కానీ 1947 స్వతంత్రం సిద్ధించిన తరువాత ఉన్నటువంటి ఒక నిజాయితీ గల సేవా దృక్పధం గల పాలకులు లేని పరిస్థితి లో భూస్వామ్య పెట్టుబడిదారీ సామ్రాజ్య వాద అనుకూల వర్గమే పాలకులుగా తయారవుతున్న నేపథ్యంలో ప్రజల కోసం పోరాడటం ప్రజల కోసం ఉద్యమించడం నేరంగా పరిగణించబడుతూ వారిని ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేసే ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు ఆయుధమనే కారణాన్ని సాకుగా చూపెట్టారు, ఇప్పుడు మాత్రం ఆయుధం ఉన్నా లేకున్నా పరవాలేదు, వారి మీద మావోయిస్టు బ్రాండ్ వేస్తే చాలు ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపే స్థితిని కొనసాగిస్తున్నాయి. ఉదాహరణకు చూస్తే ఆపరేషన్ కగార్ ప్రారంభంలోనే 6 నెలల మంగ్లీ సోడిని ప్రభుత్వమే కాల్చి చంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించింది. 2 ఏప్రిల్ 2024 బీజాపూర్ జిల్లా గంగులూరు కోర్చిల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మందిని కాల్చి చంపింది. ఇందులో 10 మంది ఆదివాసీలే. వీళ్ళు కూడా తునికి ఆకు సేకరణకు అడవిలోకి వెళ్ళినవారే. ఇది ఒక వైపు ఉంటే 31 మార్చి 2025న బెల్నారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మిడ్‌కో (రేణుక)ను హత్య చేశారు. ఆమె రెండు నెలలుగా ఆ గ్రామంలో ఉంటుందని తెలుసుకొని, నలుగురుమోటర్ సైకిళ్ళపై వచ్చి ఆమెను బలవంతం గా ఇంద్రావతి నది ఒడ్డుకు తీసుకెళ్ళి చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. ఇలా ప్రతి ఒక్క ఎన్‌కౌంటర్‌లో రాజ్యాంగాన్ని అమలు పర్చాల్సిన చోట న్యాయస్థానాల విధులను కూడా ఆక్రమించేసి తమ తూటాలతోనే న్యాయం చేసే విధంగా హత్యలు చేస్తున్న ఘటనలు చూస్తున్న ప్రజలు ప్రభుత్వాన్ని చర్చలకై డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. దీనికి తెలంగాణ లోని అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలు తమ వంతు బాధ్యతగా ప్రకటనలను చేశాయి. అధికార పార్టీ నక్సలిజం, మావోయిజం సమస్యలు ఉన్నంత కాలం ఉంటుంది, వాటికి ముగింపు ఉండదని రేవంత్ రెడ్డి చాలాసార్లు స్పష్టంగా పేర్కొన్నాడు, అందులో భాగంగానే శాంతి చర్చలు కొనసాగించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ కూడా చేశారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు కూడా వరంగల్‌లో జరిగిన లక్షలాది ప్రజల సమక్షంలో మావోయిస్టు పార్టీతో కేంద్రలో చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. దీనంతటిని దృష్టిలో పెట్టుకున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ మావోయిస్టులకు అడ్డాగా మారుతుందని అలా జరగనీయకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక హెచ్చరికగా ప్రకటన చేసిన స్థితిని మనందరం చూసి ఉన్నాం. కానీ శాంతి చర్చల కోసం 5 నెలలుగా మావోయిస్టు పార్టీ ప్రయత్నిస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా చర్చలు లేవు హత్యలు చేస్తామని మొండిగా వ్యవహరిస్తుంది. కానీ చరిత్రలోకి వెళితే గత 4 దపాలుగా అధికారంలో ఉన్న ఏ కేంద్ర ప్రభుత్వమైనా మావోయిస్టు పార్టీతో చర్చలు జరుపుతామని బెజిపి పార్టీ రెండుసార్లు ప్రకటించింది. వాళ్ళు చేసిన ప్రకటన వెనుక ఎటువంటి చిత్తశుద్ధి ఉందో మనకెవరికి తెలియదు కానీ ఈనాడు మావోయిస్ట పార్టీ చర్చలు అని ప్రకటన వెలువరించిన తరువాత తెలంగాణలో అఖిల భారత స్థాయిలో ఏర్పడిన చర్చల కమిటీలతో తను సంబంధాలను కలుపుకొని వీలైనంత వరకు చర్చలు కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నది. కానీ హరగోపాల్ మాటల్లోనే ఈ చర్చల ప్రక్రియలకు కేంద్ర ప్రభుత్వ భయపడుతుందనే విషయాన్ని మనం గుర్తు తెచ్చుకోవాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎప్పుడైనా సరే ప్రజల ఆందోళనలు ఉంటాయి, పోరాటాలు ఉంటాయి సాయుధ సంఘటనలు ఉంటాయి. వీటన్నింటి నేపథ్యంలో పాలన చేస్తున్న ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఖచ్చితంగా చర్చలు జరిపి ఆ పోరాటాలకు ఒక ప్రజాస్వామిక పరిష్కారాలను ఏర్పాటు చేస్తాయి. అది ప్రజాస్వామ్య ప్రభుత్వాలు చేయాల్సిన ఖచ్చితమైన విధి, అలా కాకుండా నేటి మోడీ ప్రభుత్వం చర్చలు లేకుండా చంపుడు పందెం లాగా ఈ 18 నెలల కాలంలో 600లకు పైగా హత్యాకాండను జరిపి ఎన్‌కౌంటర్లుగా ప్రకటిస్తున్నాయి. ప్రజలకు కూడా ఎన్‌కౌంటర్ అంటే ప్రభుత్వం చేస్తున్న హత్యలని అర్థమయింది కూడా. ప్రభుత్వాలే హత్యలు చేస్తే న్యాయస్థానాలు ఎందుకు? రాజ్యాంగాలెందుకు? ప్రజాస్వామ్యాలెందుకు? ఒక రకంగా తూటాలే న్యాయనిర్ణేతలుగా మారిపోతున్నాయి. ఈ ప్రజాస్వామ్యం గురించి ఎవరు మాత్రం ఏం మాట్లాడగలం. మొత్తంగా ఈ ప్రపంచానికి పునాదిగా పని చేస్తున్న నాలుగు వ్యవస్థల్నీ ప్రభుత్వాలే పడదోసాయి. వీటి వెనుక వాటికున్నటివంటి కార్పొరేట్ ప్రయోజనాలు తప్ప మరొకటి ఏమీ లేదు. ప్రజల ప్రయోజనాల కోసం ప్రజల హక్కుల కోసం మాట్లాడే ప్రభుత్వాలు ఆచరణలో లేకుండా పోయాయి. మొత్తంగా నేడు నిరసనను ప్రశ్నించే వారిని అంతమొందించి హత్య చేసి ప్రజాస్వామ్యం బతికి ఉందని రాజ్యాంగం ఎన్నికలు ఉన్నాయని చెప్పి ప్రజలను భ్రమల్లో పెట్టడానికి మోడీషాల ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకమైన చర్య. ఇప్పటికైనా అమిత్‌షా గాని, మోడీ గాని తమ పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలు అణచివేతను ఎల్లకాలం ఎప్పటికి భరించరు, ఇది వాస్తవం కూడా. రేవంత్‌రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తో పాటు తెలంగాణలో ఉన్నటువంటి 10 వామపక్ష పార్టీలు గతంలో ఎలా ఉన్నప్పటికి కూడా ఇప్పుడు మాత్రం ఒక ప్రజాస్వామ్య బద్ధంగా ప్రవర్తిస్తూ కగార్‌పేరుతో కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ హత్యాకాండను నిరోధించాలని ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని గొంతెత్తడమనేది మనందనం స్వాగతించాల్సిన అంశం. అంతే కాకుండా ఇప్పుడున్న అన్ని శక్తుల బలహీన స్థితిలో ఏదో ఒక రాజకీయ పార్టీ ఈ సమస్యను ముందు పెట్టుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత ఉంది. మొత్తం దేశం తెలంగాణ రాష్ట్రం వైపు తెలంగాణ ప్రజల చైతన్యం వైపు తెలంగాణ ప్రభుత్వం వైపు ప్రజలు ఆశగా చూస్తున్నారు. ఆ వైపుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాని ప్రతిపక్షంలో ఉన్న కేసిఆర్ గాని తమ తమ బాద్యతలను నిర్వర్తించాలని అమిత్‌షా లాంటి అప్రజాస్వామిక ప్రకటనలను బహిరంగంగా ఖండించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో ముందుకు రావాల్సిందిగా పౌర హక్కుల సంఘంగా విజ్ఞప్తి చేస్తున్నాం.



ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి
పౌరహక్కుల సంఘం



# భారత్‌లో తగ్గిన బాలికల జననాల రేటు

మన దేశం జనాభాపరంగా ఈ ఏడాది ప్రపంచంలోనే నెంబర్ వన్ (మొదటి)స్థానంలో కొనసాగుతోందని ఐక్యరాజ్య సమితి తెలిపింది. ఈ ఏడాది చివరి కల్లా జనాభా 146 కోట్ల చేరుకుంటుందని అంచనా వేసింది. అయితే జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది. గత నలభై ఏళ్ల తర్వాత తగ్గుముఖం పట్టినట్టు నివేదిక తెలుపుతుంది. భారత్‌లో జననాల రేటు1.9శాతంగాఉంది.ఏ దేశంలోనైనా సగటు రీప్లేస్మెంట్ రేటు కనీసం2.1శాతంగా ఉండాలి. కానీ భారత్ లో సంతాన ఉత్పత్తి రేటు పడిపోయింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ, భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొన సాగుతుంది. ఇలా ఇంకొన్నాళ్లు కొనసాగి ఆ తర్వాత నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని విశ్లేషించింది.

మన దేశ జనాభాలో వయసుల వారిగా 68 శాతం జనాభా 15 నుంచి 64 ఏళ్లలోపు వయో వర్గానికి చెందినవారు.ఇది వర్కింగ్ ఏజ్ గ్రూప్, అత్యధిక జనాభా వర్కింగ్ ఏజ్ గ్రూపులో ఉండటం అనేది భారత్ కు కలిసి వచ్చే అంశం. ఈ ఏజ్ లోని వారికి తగినన్ని ఉపాధి అవకాశాలు ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తే భారత్ ఆర్థికంగా మంచి పురోగతి సాధిస్తుంది. అలాగే 10 నుంచి 24 ఏళ్ల లోపు వారు 26శాతం.0 నుంచి 14 ఏళ్ల లోపు వారు 24శాతం.10 నుంచి 19 ఏళ్లలోపు వారు 17 శాతం మంది ఉన్నారు. అదేవిధంగా 65 ఏళ్లకు పైబడిన వారు భారత దేశంలో కేవలం7శాతం మంది ఉన్నారు. ప్రజల ఆయుర్దాయాలు పెరుగుతున్నందున రాబోయే కొన్ని రోజుల్లో 65 ఏళ్ల పైబడిన వయో వర్గంలోని వృద్ధుల సంఖ్య మరింత పెరగవచ్చు.2025 నాటికి భారతదేశంలోని పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏండ్లు కాగా, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏళ్లుగా ఉంది. మనదేశ మహిళల వల్లే ఈ మార్పు 1971 దశకం నాటికి మనదేశ మహిళల సగటు సంతానోత్పత్తి రేటు ఐదుగురు పిల్లల్ని కనడం. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది,మహిళలు సగటున ఇద్దరు పిల్లలకే జన్మనిస్తున్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో సంభవించే మరణాలు తగ్గిపోయాయి.ఈ విషయంలో వివిధ రాష్ట్రాలలో కులాలు, ఆదాయ వర్గాలు తేడాలు ఉన్నాయి. సంతానం ఎంతమంది ఉండాలనే దానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది.

అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో బాలురతో పోలిస్తే బాలికల జననాలు గణనీయంగా తగ్గుతున్నాయి. 2022లో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు.ఈ మేరకు బాలురు, బాలికల జననాల నిష్పత్తి జాబితాలో తెలంగాణ దేశంలో దిగువ నుంచి మూడో స్థానంలో ఉంది. తెలంగాణ తరువాత బీహార్ (891),మహారాష్ట్ర (906)లు మాత్రమే ఉన్నారు. ఏపీలో ఇది (938) గా నమోదయింది.ఈ మేరకు దేశవ్యాప్తంగా 2022లో జనన మరణాల నివేదికను కేంద్ర జనాభా లెక్క విభాగం విడుదల చేసింది. అందులోని ప్రధాన అంశాలు: 2022లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బాలుర కంటే బాలికల జననాల ఎక్కువగా ఉన్నవి ముచ్చటగా మూడు మాత్రమే.ఆ మేరకు ప్రతి వెయ్యి మంది బాలురకు అత్యధికంగా నాగాలాండ్లో 1,068 మంది. అరుణాచల్ ప్రదేశ్ లో 1,036, లద్దాఖ్ లో1,027 మంది బాలికలు జన్మించారు. కానీ తాజాగా 2023-24లోకి వచ్చేసరికి దేశంలో విద్యావంతులు పెరుగుతున్న లైంగిక వివక్ష, కరడుగట్టిన పితృస్వామ్య భావజాలం సమాజాన్ని వదిలిపోవడం లేదు. దాంతో అబ్బాయిల కంటే అమ్మాయిలు తక్కువ సంఖ్యలో ఉంటున్నారు.2023-24 జాతీయ సగటు1000బాలురుకు/బాలికలు(930)తో పోలిస్తే చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆడ శిశువుల జననాలు తక్కువే. అవి ఏవంటే.. (వెయ్యి మంది అబ్బాయిలకు అమ్మాయిల సంఖ్య) లక్షదీవులు 831,అండమాన్ నికోబార్ 832, బీహార్ 882, మహారాష్ట్ర 915, చండీగఢ్ 916, తెలంగాణ 917, హర్యానా 917, ఢిల్లీ 918, నాగాలాండ్ 919, పంజాబ్ 928,దాద్రా, నగర్ హవేలీ: ధమణ్,దీవ్ 924, గుజరాత్ 925, మధ్యప్రదేశ్ 929, మణిపూర్ 929, వెయ్యి మంది అబ్బాయిలకు గాను పై విధంగా కేంద్రపాలిత ప్రాంతాలు,వివిధ రాష్ట్రాల్లో అమ్మాయిల వ్యత్యాసం కొనసాగుతుండడం భారత సమాజానికి శ్రేయస్కరం కానే కాదు.

(ఆధారం లోకసభలో కేంద్రం వెల్లడించిన వివరాలు)

2022లో తెలంగాణలో వెయ్యి మంది బాలురకు 907 మంది బాలికలతో తక్కువ నిష్పత్తి నమోదయింది.లిదేశంలో బాలురు 52.4 శాతం ఉంటే, బాలికలు 47.6శాతంగాఉంది. ఇలా బాలికల జననాల రేటు తగ్గిపోవడం ప్రమాదకర సంకేతమే. మహిళలను గౌరవించాలి,అన్ని చోట్ల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉపన్యాసాలు మన దేశంలో విన సొంపుగా వినిపిస్తుంటాయి.సమస్త రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం పెరగాలని అప్పుడే అభివృద్ధి పథంలో మనం దూసుకుపోతామని ప్రభుత్వాలు నిత్యం టముకు వేస్తుంటాయి. కానీ ముఖ్యంగా సమాజంలో గుణాత్మక మార్పులకు సాహకారం చేసి రాజకీయ రంగంలో స్త్రీల వాటా వారి జనాభాకు తగినట్టుగా ఉందా! అమలుకు నోచుకోని మహిళా రాజకీయ రిజర్వేషన్లు. ప్రపంచ ఆర్థిక వేదిక తాజాగా విడుదల చేసిన లింగ సమానత్వ సూచి నేటికీ లేదని చెప్తుంది. ఆర్థిక కార్యకలాపాల్లో స్త్రీ,పురుషుల భాగస్వామ్యం, అందుకు లభిస్తున్న అవకాశాలు, విద్య, ఆరోగ్యం, జీవనస్థితిగతులు, రాజకీయ సాధికారత ప్రాతిపదికలుగా 148 దేశాల కేటాయించిన ర్యాంకుల్లో ఇండియా 131 స్థానంలో చతికిలబడింది. ఆధునిక సాంకేతిక యుగంలో కూడా ఇంకా వెర్రి తలలు వేస్తున్న లింగ వివక్ష, పురుష ఆదిపత్య చట్రంలోంచి బయట పడలేకపోతున్న సమాజలో బాలికల నిస్సహాయతకు అద్దం పడుతుంది.సమాజం,ప్రభుత్వాలు బాలికల జననాల రేటు తగ్గి పోతూ స్త్రీ పురుష నిష్పత్తిలో ఆగాధం పెరిగిపోతే సృష్టికి ప్రమాదం. సమానత్వం సుదూర స్వప్నం కారాదు?. దీన్ని నివారించేందుకు అవగాహన,చైతన్యం పెంచు కోవాల్సిన ఉమ్మడి బాధ్యత చాలా ఉంది.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650



# కర్ణాటక కాంగ్రెస్‌లో సంక్షోభం
# ముఖ్యమంత్రి ఎవరు!?

కర్ణాటక రాజకీయాల్లో మరోసారి ముఖ్యమంత్రి పదవి మార్పుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. అధికార కాంగ్రెస్‌లో అసమ్మతి నేతలు విజయదశమి నాటికి ముఖ్యమంత్రి స్థానంతో పాటు పీసీసీ అధ్యక్ష పదవి, మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అయితే, సిద్ధరామయ్య వర్గం ఆయనే పూర్తి కాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ధీమాగా చెబుతోంది. సిద్ధరామయ్య తనకు మద్దతుదారుడైన మంత్రి సతీశ్ జార్కిహొలికి పీసీసీ అధ్యక్ష పదవి ఇప్పించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం.సోమవారం విలేకరుల ప్రశ్నలకు స్పందించిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అధికార మార్పిడి విషయం పార్టీ అధిష్ఠానం చేతిలో ఉందని తెలిపారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రతిపక్ష బీజేపీ నేత తేజస్వీ సూర్య, కాంగ్రెస్ అధిష్ఠానం అనేది "దయ్యం" లాంటిదని, అది ఎవరికీ కనిపించదని విమర్శించారు. పార్టీ అధ్యక్షుడు అధిష్ఠానం కాకపోతే మరెవరని ఆయన సవాల్ విసిరారు. మరోవైపు, సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లతో కలిసి పనిచేస్తున్నామని, పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఇరువురు నేతలు చేతులు జోడించి ఐక్యతను ప్రదర్శించినప్పటికీ, వారి మధ్య అంతర్గత దూరం కొనసాగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటకలో 2013లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి పదవిపై వివాదం నడుస్తోంది. సిద్ధరామయ్య, శివకుమార్‌లు ఇద్దరూ సీఎం పదవి కోసం తీవ్రంగా పోటీపడ్డారు. అప్పట్లో ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సీఎం పదవి చేపట్టే ఒప్పందం కుదిరినట్లు ప్రచారం జరిగినప్పటికీ, దీనిపై అధిష్ఠానం లేదా నేతలు స్పష్టత ఇవ్వలేదు. సిద్ధరామయ్య సీఎం పదవి చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో నాయకత్వ మార్పుపై మళ్లీ చర్చ మొదలైంది.

ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వంటి వివాదాలు సిద్ధరామయ్య ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచాయి. ఈ కుంభకోణాల నేపథ్యంలో సిద్ధరామయ్య తప్పుకోవాలని బీజేపీతో పాటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితిని అదునుగా చూసుకుని కాంగ్రెస్‌లో చీలిక తెచ్చి అధికారం చేపట్టాలని బీజేపీ భావిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖజానా ఖాళీగా ఉండటం సిద్ధరామయ్య సర్కార్‌కు పెద్ద సవాల్‌గా మారింది. నిధుల కొరతతో అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో ప్రజల్లో, అధికార పార్టీ నేతల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అసమ్మతి గళం మరింత బలంగా వినిపిస్తోంది. శివకుమార్ సన్నిహితుడైన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్, రెండు మూడు నెలల్లో శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరలో నాయకత్వ మార్పు జరుగుతుందనే ఊహాగానాలు ఈ వ్యాఖ్యలతో మరింత బలపడ్డాయి. కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణదీప్ సింగ్ సుర్జేవాలాను అధిష్ఠానం బెంగళూరుకు పంపించింది. ఆయన మూడు రోజులపాటు రాష్ట్రంలో ఉండి అసమ్మతి ఎమ్మెల్యేలతో చర్చించి, వారి అభిప్రాయాలను సేకరించి అధిష్ఠానానికి నివేదిక సమర్పిస్తారు. ఈ నివేదిక ఆధారంగా సిద్ధరామయ్య రాజకీయ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి అంతర్గత కలహాలతో సతమతమవుతోంది. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో కర్ణాటక కీలకమైనప్పటికీ, ఈ పరిస్థితులు అధిష్ఠానానికి తలనొప్పిగా మారాయి. అసమ్మతి, కుంభకోణాలు, ఆర్థిక సంక్షోభం వంటి సవాళ్ల నడుమ కాంగ్రెస్ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది రాష్ట్ర రాజకీయాల్లో కీలక అంశంగా మారింది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

## ఆలోచించండి!



ఆర్థిక పతనం
రాజకీయ పతనం
ప్రయత్నిస్తే వీటినుండి
బైటపడవచ్చు!
సాంస్కృతిక పతనం నుండి
ఎలా బైటపడతాం?
సింహావలోకనంచేస్తే
'ముస్లిం'కలిసిపోయారు!
'తెల్లోళ్లు' వెళ్లిపోయారు!
ముందేవచ్చినఆర్యులు?
పరమ క్రూరులై దేశానికి
గుదిబండలై పోయారు!
ఆర్య ద్రావిడ యుద్ధాలు!
మనువాద భారతం!

చాతుర్వర్ణ విభజన!
బౌద్ధాన్ని నెట్టేశారు!
వేలకొద్దీ కులాలు
సాంస్కృతిక పతనం!
"భాయి భాయి"నినాదం
అందరిని కలిపింది!
మళ్ళీ 'మనువు'లొచ్చి
మంట బెట్టేశారు!
కొందరికి ఇది ఇష్టం!

దేశ సమగ్రతకు నష్టం!
ఆర్థికం రాజకీయం కాదు
అసలు నష్టం సాంస్కృతికం!
ఇదే అసలు సమస్య!
అబద్ధాలు రాసి రాసి
విడగొట్టి చెడగొట్టారు!
ఎలా బైటపడాలి?
ఎక్కడినుండి పోరాడాలి
ఆర్థిక ఉద్యమాలా?
రాజకీయ ఉద్యమాలా?
సాంస్కృతికఉద్యమాలా
ఏది ప్రాధమికం?
తమ్ముళ్ళూఆలోచించండి!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# మానవ పరిణామంలో సాంకేతికత, సంస్కృతి

నాగరిక సమాజంలో మానవ పరిణామం నిప్పు ఆవిష్కరణ, స్థిర నివాసం, వ్యవసాయం వంటి మైలురాళ్లతో ప్రారంభమైంది. ఈ అంశాలు మానవ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి, సామాజిక జీవన విధానాలను రూపొందించాయి. సమాజం పురోగమిస్తున్న కొద్దీ, ఆచారాలు, వ్యవహారాలు, కట్టుబాట్లు తరతరాలుగా సామాజిక నిర్మాణంలో భాగమై, మానవ జీవితంతో అంతర్భాగంగా ముడిపడ్డాయి. అయితే, 1991లో ప్రపంచీకరణ మరియు నూతన ఆర్థిక విధానాల ఆవిర్భావం, ముఖ్యంగా 2000 సంవత్సరం నుండి సాంకేతిక పురోగతి, మానవ జీవన విధానంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి. ఈ మార్పులు సాంప్రదాయ విలువలు, సంస్కృతి, సామాజిక నిబంధనలపై గణనీయమైన ప్రభావం చూపాయి. ఈ సందర్భంలో, సాంకేతికత మానవ సమాజాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తుందా లేక తిరోగమనం వైపు తీసుకెళ్తుందా అనే ప్రశ్న ఉద్భవిస్తుంది. ఈ విశ్లేషణలో, సాంకేతికత, సంస్కృతి, మరియు సమాజం మధ్య సంక్లిష్ట సంబంధాన్ని పరిశీలిస్తూ, దాని సానుకూల, ప్రతికూల ప్రభావాలను చర్చిస్తాము.

**సాంకేతికత మరియు సమాజం: చారిత్రక దృక్పథం**

మానవ సమాజం పరిణామంలో సాంకేతికత ఎల్లప్పుడూ కేంద్ర బిందువుగా ఉంది. నిప్పు ఆవిష్కరణ నుండి ప్రింటింగ్ ప్రెస్, కంప్యూటర్లు, మరియు స్మార్ట్‌ఫోన్‌ల వరకు, సాంకేతికత సామాజిక నిర్మాణాలను, జీవన విధానాలను పునర్నిర్వచించింది.

నిప్పు, వ్యవసాయ ఉపకరణాలు, ఆయుధాలు మానవులకు ఆహారం, ఆశ్రయం, రక్షణను అందించాయి. ఇవి స్థిర నివాస సమాజాల ఏర్పాటుకు దోహదపడ్డాయి. 15వ శతాబ్దంలో ప్రింటింగ్ ప్రెస్ జ్ఞాన వ్యాప్తిని ప్రజాస్వామ్యీకరించి, విద్య, సాహిత్యం, మరియు సామాజిక చైతన్యాన్ని పెంచింది. 20వ శతాబ్దం చివరి నుండి ఇంటర్నెట్, మొబైల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు (సమాచార మార్పిడి, కమ్యూనికేషన్, సామాజిక పరస్పర చర్యలను పునర్నిర్మించాయి. సాంకేతికత సమాజానికి వరమా శాపమా అనే చర్చ ఎల్లప్పుడూ కొనసాగుతుంది. ఇది జీవన ప్రమాణాలను ఉన్నతీకరించడంలో, ఆరోగ్యం, విద్య, రవాణా వంటి రంగాలలో పురోగతిని సాధించడంలో దోహదపడింది. అయితే, సాంప్రదాయ విలువలు, సామాజిక సంబంధాలు, సాంస్కృతిక గుర్తింపులపై దాని ప్రభావం సంక్లిష్టమైన సవాళ్లను లేవనెత్తుతోంది.

**సాంకేతికత, సంస్కృతి: సహ-పరిణామం**

సాంకేతికత మరియు సంస్కృతి ఒక చక్రీయ సహ-ఆధారిత సంబంధాన్ని పంచుకుంటాయి. సంస్కృతి అనేది సమాజం యొక్క విలువలు, నిబంధనలు, మరియు ఆచారాలలో ప్రతిబింబిస్తుంది, అయితే సాంకేతికత ఈ అంశాలను రూపొందిస్తూ, సమాజం యొక్క అభివృద్ధి దిశను నిర్ణయిస్తుంది.

**సాంస్కృతిక విస్తరణ:** ఇంటర్నెట్ మరియు సోషల్ మీడియా వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు సాంస్కృతిక ఆలోచనలు, ఆచారాలు, కళలను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేశాయి. ఉదాహరణకు, స్థానిక కళలు, సంగీతం, మరియు సాహిత్యం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల ద్వారా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతున్నాయి.

- విద్య మరియు చైతన్యం: ఆన్‌లైన్ విద్యా వేదికలు (ఉదా: MOOCs, యూట్యూబ్ ట్యుటోరియల్స్) సాంస్కృతిక జ్ఞానాన్ని, చరిత్ర ను, మరియు సంప్రదాయాలను విస్తృత ప్రేక్షకులకు అందుబాటులోకి తెచ్చాయి. ప్రపంచీకరణ, సాంకేతికత సమాజాలను ఒక ప్రపంచ గ్రామంగా మార్చాయి, భౌగోళిక సరిహద్దులను అధిగమించి సాంస్కృతిక మార్పిడిని సాధ్యం చేశాయి.

పాశ్చాత్య సంస్కృతి ఆధిపత్యం, సోషల్ మీడియా, మరియు హాలీవుడ్ సినిమాల ద్వారా స్థానిక సంస్కృతులు, భాషలు, మరియు ఆచారాలు క్షీణించే ప్రమాదం ఉంది. ఇంటర్నెట్, సోషల్ మీడియా, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు సాంస్కృతిక ఆలోచనలు, కళలు, మరియు సంప్రదాయాల ను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేశాయి. ఉదా హరణకు, భారతీయ సాంప్రదాయ నృత్యాలు, సంగీతం, మరియు వంటకాలు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.పాశ్చాత్య సంస్కృతి ఆధి పత్యం, సోషల్ మీడియా, గ్లోబల్ మీడియా ద్వారా స్థాని క సంస్కృతులు, భాషలు, మరియు ఆచారాలు క్షీణించే ప్రమాదం ఉంది. ఉదాహరణకు, గ్రామీణ భారతదేశంలో ఆధునిక ఫ్యాషన్ మరియు ఆహారపు అలవాట్లు సాంప్రదాయ విలువలను సవాలు చేస్తున్నాయి.సాంకేతిక వనరులకు అసమాన యాక్సెస్ గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను సాంకేతిక పురోగతి ప్రయోజనా ల నుండి వంచితం చేస్తోంది, సామాజిక అసమానతలను పెంచుతోంది. సాంకేతికత మానవ సంబంధాలను బలహీనపరిచి ంది. స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వంటివి వ్యక్తిగత పరస్పర చర్యలను తగ్గించి, ఒంటరితనం మరియు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి.



సాంకేతికత యొక్క వేగవంతమైన ఆమోదం సాంప్రదాయ జీవన విధానాలను, ఆహారపు అలవాట్లను, మరియు సామాజిక నిబంధనలను మార్చివేస్తోంది. ఉదాహరణకు, సాంప్రదాయ మీడియా (వార్తాపత్రికలు, రేడియో) డిజిటల్ మీడియాకు దారితీసింది. అణ్వాయుధాలు, క్షిపణులు, మరియు సైబర్ నేరాలు వంటి సాంకేతిక దుర్వినియోగం సమాజానికి ప్రమాదకరమైన పరిణామాలను తెచ్చిపెట్టింది.

సాంకేతికత మరియు సంస్కృతి మధ్య సమతుల్యత సాధించడం అత్యవసరం. సాంకేతికత సాంస్కృతిక వైవిధ్యాన్ని సంరక్షించడానికి, పెంపొందించడానికి ఉపయోగపడాలి, కాకుండా దొంగిలించడానికి కాదు. సాంకేతిక విధానాలు స్థానిక సంస్కృతులను గౌరవించేలా రూపొందించబడాలి. ఉదాహరణకు, స్థానిక భాషలలో ఆన్‌లైన్ కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాంస్కృతిక గుర్తింపులను బలోపేతం చేయవచ్చు. డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి, గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక సౌకర్యాలను (ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్‌లు) అందుబాటులోకి తీసుకురావడం అవసరం.సాంకేతికత యొక్క దుర్వినియోగాన్ని నివారించడానికి, సామాజిక మీడియా నియంత్రణ, సైబర్ భద్రత, మరియు నైతిక ఉపయోగం గురించి చైతన్యం కల్పించాలి.సాంస్కృతిక వారసత్వ సంరక్షణలిలి: సాంకేతికతను సాంప్రదాయ కళలు, చరిత్ర, మరియు సంస్కృతిని డిజిటలైజ్ చేయడానికి ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, డిజిటల్ ఆర్కైవ్‌లు సాంప్రదాయ గ్రంథాలను, కళాకృతులను భవిష్యత్ తరాలకు సంరక్షించగలవు.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం

# బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించాలి

- అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్




**కొడంగల్, జూలై 3 (జనం సాక్షి) :** కొడంగల్ నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ బాలికాల పాఠశాల నందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు,సూపర్ వైజర్లకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్. మాట్లాడుతూ ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైనచో పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల కు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా ను సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని,కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు.మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చేర్పులు , పేరు మార్పుల కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమరభేరి సభను జయప్రదం చేయండి

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్

**హయత్‌నగర్, జూలై 3 (జనం సాక్షి) :** ఎల్బీ స్టేడియం లో నేడు జరగనున్న గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనాన్ని, సామాజిక న్యాయ సమరభేరి సభ ను విజయవంతం చేయడం కోసం ఎల్బీనగర్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్త లతో సన్నాహక సమావేశాన్ని గురువారం హయత్ నగర్ లోని క్యాంప్ కార్యాలయం లో న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి మధుయాష్కీ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ లు గజ్జల కాంతం, మిథున్ రెడ్డి, శశికళ, యాదవ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న గ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎల్బీనగర్ నుంచి భారీగా తరలి వెళ్దామని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానం ఎంతో ముఖ్యమని, అప్పుడే కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం లోకి వస్తుందని వారు పేర్కొన్నారు. ఆ దిశగా పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానం మరింత పెంచేందుకు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న ఈ సమ్మేళనం ఎంతో ముఖ్యమన్నారు. దేశం లోనే మొదటి సారిగా గ్రామ శాఖ అధ్యక్షు లతో పార్టీ జాతీయ అధ్యక్షుడి సమ్మేళనం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఎంతో మంది కార్యకర్తలు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల కోసం వేచి చూస్తున్నారని, వారి బాధ తాను అర్థం చేసుకోగలుగుతున్నానని వారు వివరించారు. వారికి పదవులు ఇచ్చే విషయాన్ని ఇప్పటికే అధిష్టానానికి వివరించినట్లు వారు పేర్కొన్నారు. నగరంలో పార్టీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు లేనందున, ఇక్కడ కార్యకర్త లను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వడంతో పాటు వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అధిష్టానంకు వివరించినట్లు వారు పేర్కొన్నారు. ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే సీఎం రేవంత్ రెడ్డి కి ఎంతో అభిమానం అని, ఈ ప్రాంత అభివృద్ధికి వారు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. త్వరలో వారితో సమావేశమై నియోజకవర్గ సమస్యలపై చర్చించనున్నట్లు వారు వివరించారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకా లను ప్రవేశపెడుతున్నా.. అవి సరైన రీతిలో ప్రజల్లోకి వెళ్లడం లేదని, ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారు పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఏ బహిరంగ సభ నిర్వహించినా.. ఎల్బీనగర్ నుంచి భారీగా జన సమీకరణ చేపడుతున్నామని, నేడు ఎల్బీ స్టేడియం లో జరిగే ఖర్గే సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్దామని పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ లు గా విచ్చేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీలు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, శశికళ యాదవ రెడ్డి లు మాట్లాడుతూ.. ఖర్గే సభకు హాజరు కావడమే కాకుండా ప్రతి కార్యకర్త సోషల్ మీడియా లో సభను విస్తృతంగా ప్రచారం చేయాలని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల పని అయిపోయిందని, ఇదే అవకాశం గా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు వివరించారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, ఆయన సారథ్యంలో మధుయాష్కీ కి భవిష్యత్తు లో మంచి హోదా లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే ఇప్పటికే రాష్ట్రంలో ప్రముఖ స్థానంలో ఉండేవారని వారు పేర్కొన్నారు. మధుయాష్కీ గారంటే కేవలం ఎల్బీనగర్ కే పరిమితం కాదని.. రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఆయనకు ప్రత్యేక



గుర్తింపు ఉందని వారు పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు తెలిపిన నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చి.. సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న, డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, చెన్నగోని రవీందర్, బండ సురేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డా సత్యనారాయణ, నేలపాటి రామారావు, పన్యాల జైపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షాకీర్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు కంచర్ల కవిత, ఓరుగంటి నరేష్, తోకటి కిరణ్, సాయికుమార్, కొండోజు శ్రీనివాస్, నాయకులు దేరంగుల కృష్ణ, శశిధర్ రెడ్డి, కందికంటి శ్రీధర్ గౌడ్, పాలకూరి రవికాంత్, స్వర్ణ మాధవి, రజిని రావు, అక్కనపల్లి రాజేశ్వరి, విజయ భాస్కర్ రెడ్డి, వసంత, అనసూయ, గణేష్ రెడ్డి, రేణు గౌడ్, అంతటి శ్రీనివాస్, మెరుగు రమేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి నికేష్, ఐరిగి రమేష్, రమాకాంత్, బొగ్గారపు శరత్, వరుణ్, చెరుకు భవాని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ జాబితాను రూపొందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల నడిగడ్డ, జూలై 3 (జనం సాక్షి) :** తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక ఏం.ఏ.ఎల్.డి కళాశాలలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 79 గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జూలై 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి రోజు 50 మంది బిఎల్వోలు ఈ శిక్షణలో పాల్గొంటారని, ఇందులో ఫారం 6 ఓటర్ల నమోదు,ఫారం 7 పేర్ల తొలగింపు,ఫారం 8 వివరాల సవరణ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనునట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో బిఎల్వోలు కీలక పాత్ర పోషిస్తున్నారని,వారు తమ విధులను పూర్తి స్థాయిలో బాధ్యతతో నిర్వహించాలని అన్నారు.ఓటర్ల జాబితాను ముందు ఉంచుకొని వాటిని క్షుణంగా పరిశీలించి ఏదైనా తప్పులు ఉంటే సవరించాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని పేర్కొన్నారు.ఫారం 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు,ఫారం 7 ద్వార పేర్ల తొలగింపు,ఫారం 8 ద్వారా వివరాల సవరణలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.బిఎల్ఓలు తమ పరిధిలో ఇంటింటి సర్వే



నిర్వహించి జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలని ఆదేశించారు.ఓటరు జాబితాలో తప్పు ఒప్పులు ఉన్న మార్పులు చేర్పులు ఉన్న, మరణించిన వారి పేర్లను తొలగించాల్సి ఉన్న వాటిని సరిచూసుకొని ఓటరు జాబితాను సవరించుకోవాలని సూచించారు. సరళమైన ఓటరు జాబితా అందుబాటులో ఉంటే ఎన్నికల సమయంలో ఇబ్బందులు ఉండవని సూచించారు.ఓటరు జాబితా సరి చేసుకోవడంలో బిఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మాస్టర్ ట్రైనర్ అశోక్, నరేష్ సీనియర్ అసిస్టెంట్ నగేష్,రెవిన్యూ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బలం యువకులే..

- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**మోమిన్‌పేట, జూలై 3 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీకి యువతే బలమని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు గురువారం మోమిన్ పేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ సీనియర్ నాయకుడు మహమ్మద్ హేరాజ్ భాష ఆధ్వర్యంలో మోమిన్ పేట మండలానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్తలు 70 మంది బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకుల వేకిలకపాత్రా అని యువకులు తలుచుకుంటే పార్టీ అభ్యర్థులు సునాయాసంగా విజయం సాధించాలని ఆయన అన్నారు గతంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్రంలో మోనార్క్ పాలన సాగించిందని బి ఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవిత సంతోష్ కుమార్ ల పెట్టడమే కొనసాగిందని ఎమ్మెల్యేలను సైతం లెక్కచేయకుండా పరిపాలన సాగించాలని ఆయన ఆరోపించారు బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిన కార్యకర్తలకు సమూచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



మాది వార్డు సభ్యుడు చంద్రకాంత్ మైపాల్ రాజు నాగయ్య ప్రకాష్ మొగులప్ప రంజిత్ తో పాటు వారి అనుచరులు 70 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరందరినీ గడ్డం ప్రసాద్ కుమార్ పార్టీ కండువా లు కప్పి పార్టీలోకి స్వాగతం పలికాను ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మాజీ వార్డు సభ్యుడు హేరాజ్ భాష మోమిన్ పేట వికారాబాద్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్

**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 3 (జనం సాక్షి) :** విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన



ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ యూనిఫామ్, టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాసరావు

**నర్సాపూర్, జూలై 3 (జనం సాక్షి) :** నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం రాత్రి ఎస్పి డివి శ్రీనివాస రావు ఆకస్మితంగా తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ లోని సిసి కెమెరాలు,రికార్డులను పరిచీలించారు, పోలీస్ సిబ్బంది విధులు మరియు వెల్ఫేర్ కోసం అడిగి తెలుసుకున్నారు,రాత్రి సమయంలో పట్టణంలో పహారా నిర్వహించాలని 100,112 ఫోన్ కాల్స్ కు వెంటనే స్పందించాలని ఆయన సూచించారు,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని ఆవుల అక్రమ రవాణాలను మాదక ద్రవ్యాలను అరికట్టాలన్నారు,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆధునిక సాకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసాడు, ఈ కార్యక్రమంలో డిఎస్పీ నరేందర్, సిఐ జాన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సందీప్,సబ్ ఇన్స్పెక్టర్ లు బి, లింగం, శిరీష పోలీస్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు,




# సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- ఎమ్మెల్సీ సత్యం



**కుత్బుల్లాపూర్, జూలై 3 (జనం సాక్షి) :** సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో నిర్వహించనున్న సందర్భంగా సభ నిర్వహణకు సహకరించాలని సహకరించాలని కోరుతూ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును సిపిఐ ఎమ్మెల్సీ సత్యం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మండలాల నుండి ఈ మంది ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. సభ సజావుగా సాగడానికి సహకరించాలని కోరుతూ స్థానిక ప్రజా ప్రతినిధులను, వివిధ పార్టీల నాయకులను కలిసి విన్నవించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ జాతీయ సమితి సభ్యులు యూసఫ్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, మండల కార్యదర్శి స్వామి, శ్రీనివాస్, సిపిఐ నాయకులు వి శ్రీనివాస్, హరినాథ్, నరసింహారెడ్డి, యాదయ్య, జంబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, జూలై 3 (జనం సాక్షి) :** ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు విద్యాశాఖలో అన్ని విభాగాలలోని మార్పులను,పురోగతిని వివరాలను పూర్తిగా విశ్లేషించుకొని తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, కొత్తగా భర్తీ అయిన ఉపాధ్యాయ ఖాళీలు, నాణ్యమైన విద్యాబోధన, ఉచిత యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోటివేట్ చేస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్పించేందుకు కృషి చేయాలని



అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 శాతం హాజరుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బడిబాట కార్యక్రమం సంబంధించిన రిపోర్టులు అప్డేట్ చేయించి సమర్పించాల్సిందిగా మండల విద్యాధికారులకు ఆదేశించారు. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పూటన్‌పల్లి, బస్వాపూర్, మిర్జాపూర్, ఏదులగూడెం గ్రామాల్లో నాలుగు ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు.ప్రతి విద్యార్థికి యుడిఐఎస్ఇలో ఆధార్ నంబర్ నమోదు చేసి,అపార్ ఐడి జెనరేట్ చేయాలని సూచించారు.ఆధార్ కార్డు సమస్యల పరిష్కారానికి ప్రతి మండల విద్యాధికారి, ఈ.డి.యంతో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికి ఆధార్ నమోదు,సవరణలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు.పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చేరేలా మండలాల వారీగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ అధికారికి ఆదేశించారు. వయోజన మహిళల కోసం ప్రత్యేకంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యను అందరికీ అందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కార్యక్రమాల లక్ష్యాలను చేరుకునేందుకు, స్వయం సహాయక సంఘాల సహకారంతో గ్రామలలో ప్రచారం నిర్వహించి అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,అన్ని మండలాల విద్యాధికారులు,జిల్లా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటి కాలువ దగ్గర గండిని పరిశీలించిన అధికారులు

## మరమ్మతులకు తక్షణ సహాయంగా రూ.5 లక్షలు మంజూరు



**బొంరాస్‌పేట, జూలై 3 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు వచ్చే ఏటి కాలువకు గండి పడటంతో పలువురు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు ఫిర్యాదు చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఈ సుదర్శన్ రావు,ఏఈ సురేందర్ రెడ్డి,ఎంపీడీవో వెంకన్ గౌడ్ ఏర్పుమళ్ళ కాకరవాణి ప్రాజెక్టు నుండి బొంరాస్ పేట పెద్ద చెరువులోకి వచ్చే ఏటి కాలువ దగ్గర పడిన గండిని గురువారం పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు అధికారులు సమస్యను తెలిపారు. కలెక్టర్ తక్షణ సహాయంగా రూ.5 లక్షలు మంజూరు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# బాలల హక్కుల పరిరక్షణకు నిబద్ధతతో కృషి చేయాలి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, జూలై 3 (జనంసాక్షి) :** బాలల హక్కులు పరిరక్షించేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సూచించారు. గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి బాలల హక్కుల పరిరక్షణ విధివిధానాలను పరిశీలించారు. శ్రీరంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, వనపర్తి పట్టణంలో బాల సంరక్షణ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో బాలల హక్కుల పరిరక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పై ఉందన్నారు. పిల్లలకు ఆరోగ్య లోపాలు ఉంటే ముందుగానే గుర్తించి ఎన్ ఆర్.సి కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించి సరైన పౌష్టికాహారం, వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఏదైనా వైకల్యంతో ఉంటే ముందుగానే డి.ఎస్.టి పరీక్షలు నిర్వహించి ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ వంటి వైద్యం చేయించి ఆరు సంవత్సరాల లోపే వైకల్యాన్ని సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడిలలో ఇచ్చే బాలామృతం పై ప్రజలకు సరైన అవగాహన లేక పిల్లలకు తినిపించకుండా పశువులకు వేయడం వంటివి జరుగుతుంటాయని, అసలు బాలామృతం అనేది ఎదిగే పిల్లలకు నిజంగా అమృతం లాంటిదని, చాలా పౌష్టిక విలువలతో కూడుకున్నదని దీనిపై గ్రామ స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలకు ఖచ్చితంగా తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నమోదు అయిన పోక్సో కేసులు, బాల్య వివాహాల కేసులు, బాల కార్మికుల కేసుల వివరాలు సంబంధిత శాఖల నుండి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పోలీస్ శాఖ బాలల హక్కుల పరిరక్షణ, వారి ఆరోగ్యం పై చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో సైతం మరింత పకడ్బందీగా పని చేసి పిల్లల ఆరోగ్యం తో పాటు విద్యా, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, అత్యాచారాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. అవసరమైన చోట అంగన్వాడి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ సమన్వయంతో నిర్వహించడమే కాకుండా యజమానుల పై జరిమానాలు విధించాలని సూచించారు.

బాల్య వివాహాలు జరిగితే బాధ్యులందరి పై కేసులు చేయడమే కాకుండా పెళ్ళి ఆలోచనలు చేస్తున్నప్పుడే ముందుగానే పసిగట్టి అవగాహన కల్పించి బాల్య వివాహాలు నిరోధించాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రెటరీ తీసుకోవాలని సూచించారు. చాలా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా ప్రాంగణం ఉండదని, కనీస మౌలిక వసతులు లేకుండా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేసి తీసుకున్న చర్యల పై నివేదిక పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వయస్సుకు తగ్గ బరువు ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్. సి కేంద్రానికి అంగన్వాడి కార్యకర్తలు 102 వాహనం ద్వారా తీసుకువచ్చి వారం రోజులు ఉంచి వైద్యం, పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతులను చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని జూనియర్ కళాశాలలో చేర్పించే బాధ్యతను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై పెట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో వి.సి. పి.సి కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి సోమవారం గ్రామంలో కమిటీ సమావేశమై బాల్య వివాహాల పై అవగాహన, తగిన చర్యలు తీసుకునే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషన్ కు వివరించారు. అనాథ పిల్లలకు మెరుగైన విద్యనందించడమే కాకుండా వారికి ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరిగితే ఖచ్చితంగా కేసు బుక్ చేసి చార్జి షీట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోక్సో కేసులో చార్జి షీట్ నమోదు చేయడమే కాకుండా బాధితులకు సకాలంలో పరిహారం ఇప్పించడం, వారికి సపోర్ట్ పర్సన్ ను నియమించి తగిన ధైర్యం, సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కై చేపడుతున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కమిషన్ సభ్యులు కొనియాడారు. అనంతరం జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన అనాథ పిల్లలకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఓ రాంబాబు, కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా వసతి గృహం ఏర్పాటు చేయాలి



**నంగునూరు, జూలై 3 (జనం సాక్షి) :** సిద్ధిపేట పట్టణంలో గిరిజన మహిళా వసతి గృహం(హాస్టల్)ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్, ప్రొఫెసర్ హరిబాబు నాయక్, జి.పరశురామ్ నాయక్, మున్నా నాయక్, నితిన్ నాయక్, నవీన్ నాయక్ కోరారు. సిద్దిపేట పట్టణంలో గిరిజన మహిళా వసతి గృహం ఏర్పాటు చాలని కోరుతూ గురువారం సిద్దిపేట కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హైమవతిని కలిసి వినతిపత్రం అందించారు. సిద్దిపేట పట్టణంలో గిరిజన మహిళా వసతి గృహం లేకపోవడంతో గిరిజన విద్యార్థినులు చదువులకు దూరం అవుతున్నారని, ఉన్నత చదువులకు అవకాశం లేకుండా పోతోందని వాపోయారు. వెంటనే గిరిజన మహిళా వసతి గృహం మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హైమవతి గిరిజన మహిళా వసతి గృహం(హాస్టల్) ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని సిద్ధిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూక్యా బిక్షపతి నాయక్ తెలిపారు.

## ఇంకా ఎన్నాళ్ళీ పాలక పార్టీల మోసాలు భరిద్దాం..!?



**మల్దకల్, జూలై 3 (జనంసాక్షి) :** పాలమూరు అధ్యయన వేదిక ఈ నెల 5వ తేదీ హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నడిగడ్డ, ఉమ్మడి పాలమూరు ప్రజల, రైతుల బతుకులతో ఎనభై ఏళ్లుగా చెలగాట మాడుతున్న ఈ దుష్ట రాజకీయ నాయకుల, పార్టీల దోపిడీ, విధ్వంస పన్నాగాలు ఇంకా కొనసాగిద్దామా?! రెండు జీవ నదులు ఉండికూడా మనం తరతరాలుగా ఇలాగే వలస బతుకుల్లో మగ్గి ఆకలి దప్పుల క్షుద్బాధల్తో అలమటించి అంతరించి పోదామా..?? అంటూ గొంతెత్తి నినదించడానికి డే లాంగ్ ఒకరోజంతా బాధిత ప్రజలతో ఉద్యమ సంఘాల, పార్టీల ప్రతినిధులతోవ్యవసాయ, పర్యావరణ, జీవరసాయన శాస్త్రవేత్తలతో మహా సదస్సును నిర్వహిస్తున్నదనీ, సదస్సును విజయవంతం చేయడానికి వందలాదిగా కదలి రావాలని విజ్ఞప్తిచేస్తూ మల్దకల్ మండల కేంద్రంలో సదస్సు కరపత్రాలను గురువారంవిడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా, తెలంగాణా రైతు సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులు కే.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు జాంపల్లి నర్సింహులు, కవిరచయిత అవని శ్రీ పలు గ్రామాల నుండి భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ కార్యాలయానికి వచ్చిన పలువురు యువకులు, రైతులు పాల్గొన్నారు.

## నల్లకుంటలో కట్టడాల కూల్చివేత



**జడ్చర్ల, జూలై 3 (జనం సాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని త్రిశూల్ నగర్ సమీపంలో గల నల్లకుంటలో నిర్మించిన కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని గురువారం అధికారులు పోలీసుల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. గతంలో ఇరిగేషన్ అధికారులు చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టారాదని పట్టదారులకు నోటీసులు ఇచ్చిన, ప్రహరీ నిర్మాణం చేపట్టడంతో అధికారులు తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించగా చెరువు పరిధిలో సర్వే నిర్వహించి ఎఫ్టిఎల్ పరిధి గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని అందులో వేసిన మట్టిని తొలగించాలని ఆదేశించారు. దీంతో గురువారం ఏఈ శేఖర్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి లు గురువారం కుంటలోని ప్రహరీ నిర్మాణాలను కూల్చివేసేందుకు అక్కడికి చేరుకున్నారు. దీంతో భూమి పట్టదారులు మాట్లాడుతూ తమకు దాదాపు ఏడు ఎకరాల పొలం ఉండేదని ఆక్రమణలు పోను 4 ఎకరాల పొలం మిగిలిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తమ 2 ఎకరాల పొలంలో కాల్వను నిర్మించారని, అటువైపు బతుకమ్మ చెరువు పేరుతో కుంటను నిర్మించారని తమ పొలంలో నీరు ఎక్కడ నిలబడుతుందో చూపించాలని అన్నారు. దీంతో అధికారులు మీవద్ద ఏమైనా ఆధారాలు ఉంటే తీసుకురావాలని వారికి వారం రోజుల గడువు ఇచ్చారు. లేదంటే ఎఫ్టిఎల్ పరిధి వరకు తాము కూల్చివేస్తామని, తిరిగి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జూలై 9 సార్వత్రిక సమ్మెతో కేంద్రం మెడలు వంచాలి

- ఐద్వా నేతల పిలుపు



**వనపర్తి, జూలై 3 (జనంసాక్షి) :** జూలై 9న జరగనున్న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని అఖిల భారత మహిళా సంఘాల (ఐద్వా) రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. వనపర్తి జిల్లాలో ఐద్వా ఆధ్వర్యంలో గురువారం జరిగిన మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి , రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి హాజరై మహిళలను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేశారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ విధానాలు కార్మికులకు వ్యతిరేకంగా, మహిళలకు అన్యాయంగా మారుతున్నాయని, రోజురోజుకు ప్రైవేటీకరణ పెరుగుతోందని, గడ్కనీస వేతనం ఇవ్వడంలేదని అన్నారు. మహిళల శ్రమను గుర్తించని ఈ వ్యవస్థను నిలదీయాల్సిన అవసరం ఉందని., ఆరోగ్య హక్కు, విద్య హక్కు, భద్రత ఇవన్నీ మహిళలకు యథార్థంగా లభించాలంటే మనం పోరాడాల్సిందేనని అన్నారు. జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మె ఈ పోరాటానికి ఒక మైలురాయి అవుతుందని, అందరూ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. మహిళలపై జరిగే దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఉద్యోగాలు తగ్గుతుంటే ధరలు పెరుగుతున్నాయి. మహిళా కార్మికుల హక్కుల పరిరక్షణ, గౌరవవంతమైన జీవితం కోసం ఐద్వా నిరంతరం పోరాటం చేస్తోంది. ఇప్పుడు జరిగే సార్వత్రిక సమ్మెకు మహిళలు పెద్దఎత్తున మద్దతు తెలపాలని, విజయవంతం చేస్తే కేంద్రం దిగి వస్తుందని అన్నారు అని అన్నారు. సమ్మెను విజయవంతం చేయడానికి గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని, ప్రతి మహిళా సంఘం చైతన్య వేదికలుగా మారాలని నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఐద్వా నాయకులు, మహిళా సంఘ ప్రతినిధులు, వివిధ మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరోగ్య రంగం, ఆశ వర్కర్ల సమస్యలు, విద్య రంగంలో మహిళల సవాళ్ళు వంటి అనేక అంశాలపై చర్చ జరిగింది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు తమ సమస్యలను నేతల ముందుంచి, ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలు ఆమోదించడంతో పాటు కార్యకర్తలకు నిర్వహణ విషయాలపై సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మి అధ్యక్షురాలు సాయి లీల కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి ఉమా, ఉపాధ్యక్షు శాంతమ్మ పాల్గొన్నారు.

## కార్యదర్శిపై ఫిర్యాదు అవాస్తవం



**చిన్నశంకరంపేట, జూలై 3 (జనం సాక్షి) :** గ్రామంలో కొంతమంది ప్రజలు గ్రామ కార్యదర్శి పద్మ పై ఫిర్యాదు చేశారని ఈ ఫిర్యాదు పై ఎలాంటి చర్యలు తీసుకోరాదని కోరుతూ గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో దామోదర్ కు మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గ్రామస్తులు తో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 18 నెలల నుండి గ్రామపంచాయతీ సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో గ్రామాభివృద్ధి కోసం గ్రామ కార్యదర్శి గ్రామాభివృద్ధికి నిష్టతో, నిజాయితీతో ప్రజలలో మమేకమై పనిచేస్తున్నారని కొంతమంది గ్రామస్తులు అసత్యపు ఆరోపణలు ఫిర్యాదు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. స్వప్రయోజనాలు కోసం కొంతమంది అవినీతి చర్యలకు అడ్డుకట్ట వేయడానికి నిరోధించేందుకు తీసుకున్న ప్రతికార చర్యగా ప్రతిఘటిస్తూ, నీతి నిజాయితీగా నిష్పక్షపాతంగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి పద్మపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఎంపీడీవో దామోదర్ కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

## నిస్వార్థ సేవలే లయన్స్ క్లబ్ లక్ష్యం

- లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూర్య రాజ్




**జోగిపేట, జూలై 3 (జనం సాక్షి) :** నిస్వార్థ సేవలు అందించడమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని , గ్రామీణ ప్రాంతాలకు లయన్స్‌క్లబ్ సేవలను విస్తరింప చేయాలని లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జీఆర్. సూర్యరాజ్ అన్నారు. అందోల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన జోగిపేట లయన్స్‌క్లబ్ 50వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు అల్లె శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ 1917వ సంవత్సరంలో ఏర్పడిన లయన్స్ క్లబ్ నేటికి వందల సంఖ్యలో క్లబ్‌లను ఏర్పాటు చేసుకొని లక్షలాది మందికి సేవలను అందిస్తుందన్నారు. సేవకు చిహ్నం లయన్స్‌క్లబ్‌యని అన్నారు. డాక్టర్ రవీందర్‌గౌడ్ నేతృత్వంలో క్లబ్ ముందుకు సాగుతుందన్నారు. ఈ క్లబ్‌నుంచి గవర్నర్‌గా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. తాను కూడా తాను 1200 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నానని, లయన్స్‌క్లబ్‌లో చేరడం వల్లనే తనకు సేవ చేసే అలవాటు అయిందని, ఎవరైనా ఏది అడిగినా కాదనకుండా ఇప్పటికి అన్ని రకాలుగా సహకరిస్తున్నానన్నారు. మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌లో ఎక్కువగా కంటికి సంబంధించిన శిబిరాలతోనే ముడిపడి ఉందని, లేనట్లయితే ఎంతో మందికి అంధులయ్యే అవకాశం ఉండేదన్నారు.

### కొత్త పాలకవర్గ ప్రమాణ స్వీకారం..

జోగిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రవిశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా జీఆర్.మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ జాన్‌పాల్, కార్యదర్శిగా జీ.సంతోష్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఎస్.మాణిక్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.మల్లేశం, డైరెక్టర్‌లుగా ఎస్.నారాయణరెడ్డి, డాక్టర్ జి.జగదీశ్వర్, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎం.విజయ్‌కుమార్, డాక్టర్ దయానంద్, ఎస్.హరినారాయణ వర్మ, యశ్వంత్‌రెడ్డి, పీఆర్‌ఓ, మార్కెటింగ్ ఎం.పద్మనాభరెడ్డి, మెంబర్‌షిప్ చైర్మన్ ఎ.రాంబాబు, సర్వీస్ చైర్మన్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, క్లబ్ అడ్వయిజర్లు డాక్టర్ అనంతరెడ్డి, యూత్ చైర్మన్ పి.శివశేఖర్, డయాబెటిక్ చైర్మన్ టి.రామకృష్ణ, విజన్ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, హంగర్ చైర్మన్ విఠల్‌రావు తాండ్లేలతో పీడీజీ జీఆర్ సూర్యరాజ్ ప్రమాణస్వీకారం చేయించారు.

## చిలప్‌చేడ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



చిలప్‌చేడ్, జూలై 3 (జనంసాక్షి) : మండల కేంద్రమైన చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ లో మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్, ముగిసిపోని కేసుల వివరాలు సమగ్రంగా పరిశీలించారు.

**ప్రత్యేక దృష్టి పెట్టిన అంశాలు**

రాత్రి పహారా బీట్ ఉద్యోగుల పనితీరు, డయల్ 100/112 కాల్స్ తక్షణ స్పందన, రోడ్డు ప్రమాద నివారణ చర్యలు, అక్రమ రవాణాలు (గోవు/పశు, మాదకద్రవ్యాలు) అరికట్టడం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం, స్టేషన్ పరిసరాలలో శుభ్రత, సీసీటీవీ వ్యవస్థ పనితీరు, గదుల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ఆవశ్యకతపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. పోలీస్ సిబ్బందికి బాధితులు చేసిన ఫిర్యాదులపై మర్యాదగా సమయోచిత విచారణ చెయ్యమని చెప్పినారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులను సమర్థవంతంగా పరిష్కరించాల్సినట్లు ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు తూప్రాన్ డి యస్ పీ నరేందర్ గౌడ్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి స్థానిక ఎస్సై నర్సింలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి



**వీపనగండ్ల, జులై 3 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర జూలై 9 సార్వత్రిక సమ్మె బుక్ లెట్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జూలై 9 న, కేంద్రం తెచ్చిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా జరిపే ఈ సమ్మె లో మండలం లోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక వర్గ హక్కులను రద్దు చేస్తామంటే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని, కార్మిక వర్గ పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి, కార్మికులను సంఘాల నుండి దూరం చేసేందుకు దీని ద్వారా పెట్టుబడిదారుల దోపిడీని విస్తృత పరిచేందుకు కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. కార్మిక వర్గాన్ని ఐక్యం కానీయకుండా విభజన రాజకీయాలను పెంచేందుకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగించేందుకు, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కేంద్రం కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం కార్మిక చట్టాలకు సవరణ చేసి, కార్మిక సంఘాల నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులను దేశాన్ని అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు. కార్మిక వర్గానికి శ్రమకు తగ్గ ఫలితం దక్కనీయకుండా కనీస వేతనాలు అందించకుండా, ఎటువంటి సామాజిక భద్రత పథకాలు అమలు చేయకుండా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం తీసుకొచ్చిందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులందరికీ రుణమాఫీ చేసే కొత్త రుణాలు ఇవ్వాలని, రైతు భరోసా ప్రతి రైతుకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల వేతనం పెంచాలని, జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్, కో కన్వీనర్ ఆశన్న, రైతు సంఘం నాయకులు బాలస్వామి, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు రామన్ గౌడ్, నవీన్, రంగస్వామి గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాడుదాం




### లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి..

### ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, జులై 3 (జనం సాక్షి):** లంబాడీల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాడుదామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి (నంగారభేరి)28వ వార్షికోత్సవ సభ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని కేంద్ర ప్రభుత్వం గోరుబోలి భాషను అధికారికంగా గుర్తించి ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చలని ఎల్‌హెచ్‌పిఎస్ అవిశ్రాంతంగా పోరాటం చేస్తుందని కొనియాడారు, ఎస్టీల రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 7 శాతం నుండి 14 శాతానికి పెంచాలని వారు డిమాండ్ చేశారు, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొట్యా నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు సాగు చేసుకుంటున్నా భూములకు ప్రతి గిరిజన రైతుకి పోడు పట్టాలు ఇవ్వాలని 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐటిడిఏను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిందని, ఆ హామీని తక్షణమే అమలు చేయాలని నూతన గ్రామపంచాయతీలకు రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ నిధులను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు విద్యార్థులకు స్కూల్లో రానీయకపోవడం ఎల్‌హెచ్‌పిఎస్ పోరాటం చేసిన రాష్ట్ర ప్రభుత్వ స్పందించక పోవడం విడ్డూరమని అన్నారు. తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించ కుండా గిరిజనుల అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ బోడ లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ గూగుల్ వెంకట్ నాయక్ భూక్య రామ్మూర్తి నాయక్ ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు బోడ చందులాల్ మూడ్ రవి నాయక్ అజ్మీర శ్రీనివాస్ నాయక్ భూక్య రమేష్ అజ్మీర వెంకన్న భానోత్ పవన్ తేజావత్ మంగీలాల్ ఉదయ్ విజయ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన నైపుణ్యాలపై దృష్టి సారించాలి



### అంగన్వాడీ కేంద్రాల్లో డైట్ మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి..

### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..

**మహబూబాబాద్ ప్రతినిధి, జులై 3 (జనం సాక్షి):** అభ్యాసన నైపుణ్యాలపై దృష్టి సారించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమర్ స్కూల్, బ్రాహ్మణ కొత్తపల్లి, (లక్ష్మీపురం)మండల ప్రజా పరిషత్ స్కూల్ కొమ్ముగూడెం లలోని పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ఆవరణంలో సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు, తరగతి గదుల్లో బోధనా పరిస్థితులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. విద్యార్థుల పఠనాభివృద్ధికి పాఠశాలలు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు. ప్రత్యేకంగా కొమ్ముగూడెం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మొక్కను నాటారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దడం జరుగుతుందని, అనేక సౌకర్యాలు కల్పిస్తూ అత్యుత్తమ సాంకేతిక విద్య బోధనలు అందించడం కోసం విద్యాశాఖను బలోపేతం చేస్తుందని అన్నారు పిల్లల అభ్యాసన ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమాజం కలిసి పనిచేయాలి అని పాఠశాలలు ఉత్తమ పాఠశాలలుగా మారాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని ప్రభుత్వ విద్యా సంస్థలలో తమ పిల్లలను చేర్పించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణం వేగంగా చేపట్టాలని సంబంధిత ఇంజనీ రింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు ప్రభుత్వ సూచించిన మెనో ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులలో తగిన నైపుణ్యాలు, విలువలు, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ అప్పారావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్, జులై 3 (జనం సాక్షి) :** ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. లక్ష్మణచందా మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీలు,ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్,రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని అవసరమైన సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరిచి, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి,తరగతుల పరిస్థితి,మిడ్డే మీల్,ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యా స్థాయి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు,గణిత పాఠాలు చేయించి వారిని ప్రోత్సహించారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. వన మహోత్సవంలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచాలన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు పోషకాహారం,బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. తర్వాత గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వలు, రిజిస్టర్లు, విక్రయ వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్,రైతులకు నకిలీ విత్తనాలు, మందులు విక్రయించకూడదని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జులై నెలకు అవసరమైన 9000 మెట్రిక్ టన్నుల యూరియా గాను ఇప్పటివరకు 8800 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ కొనసాగుతోందన్నారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే, సంబంధిత షాపులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఎమ్మార్పీ ధరలకు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాధికారి రామారావు,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్,జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్,మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంఈఓ అశోక్ వర్మ, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ మున్సిపాలిటీలో నిలిచిపోయిన మంచినీటి సరఫరా



### 2 రోజుల్లో మంచినీటి సరఫరా పునరుద్ధరణ

### మున్సిపల్ డిఈ రమాదేవి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జులై 3 (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీ (3 గ్రేడ్)లో గత రెండు రోజులుగా మంచి నీటి సరిపడా నిలిచిపోయింది. పట్టణంలోని బాలాజీ నగర్ ఎల్లా గౌడ్ తోటలో గల ఓవర్ హెడ్ రిజర్వాయర్ కు నీటిని పైకి ఎక్కించే వాల్వ్ చెడిపోవడం వల్ల గత రెండు రోజులుగా గృహాలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ఈ రిజర్వాయర్ ద్వారా బాలాజీ నగర్, ద్వారక నగర్, కౌసర్ నగర్, శ్రీకృష్ణ కాలనీ, మెయిన్ మార్కెట్ కాలనీలకు మంచినీటి సరఫరా ఆగిపోయింది. ప్రస్తుతం బాలాజీ నగర్ లో గల ఈ రిజర్వాయర్ ద్వారా రోజుకు 14 లక్షల లీటర్ల మంచి నీరు గృహాలకు సరఫరా అవుతుంది. గత సంవత్సరం ఎండాకాలంలో వాల్ చెడిపోవడంతో తాత్కాలికంగా మరమ్మతులు చేయించి, మంచినీటి సరఫరాను పట్టణ ప్రజలకు అందిస్తున్నారు. అప్పట్లో కొత్త వాల్ కొనుగోలు చేయడానికి డబ్బులు లేవని , ఉన్న వాల్వ్ కు మరమ్మతు చేయించి మున్సిపల్ అధికారులు కాలం వెలదీశారు. కానీ ఈ సంవత్సరం వర్షాకాలం కావడంతో వ్యవహారం బెడిసి కొట్టి, మరమ్మతుకు సైతం అనుకూలించడం లేదు. ఈ విషయమై మున్సిపల్ డి. ఈ.ఈ రమాదేవిని వివరణ కోరగా కొత్త వాల్వ్ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. కానీ వాల్ బిగించడానికి లోపల నీరు అధికంగా ఉండడంతో కొద్దిగా ఆలస్యం జరుగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే మోటార్ ద్వారా నీటిని తోడి, కొత్త వాల్ బిగించి మున్సిపాలిటీకి మరో 2 రోజుల్లో మంచినీటి సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మరణించి... చూపునిచ్చి...

### ఆయన నేత్రాలు సజీవం



**బెల్లంపల్లి, జులై 3, (జనంసాక్షి) :** మరణించినా తన నేత్రాలు దానం చేసి మరో ఇద్దరికి చూపునిచ్చి ఆయన నేత్రాలను సజీవం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన కందుకూరి తిరుపతి అనే వ్యక్తి తన ఇంటి పై కప్పు సరి చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరణించిన తిరుపతి నేత్రాలు సజీవంగా ఉండాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులు నేత్ర దానానికి అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తిరుపతి నేత్రాలను దానం చేశారు. మరణించిన మరో ఇద్దరికి చూపునిచ్చి తిరుపతి కళ్ళను సజీవంగా ఉంచే కార్యక్రమం గొప్పదని పలువురు తిరుపతి కుటుంబ సభ్యులను అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులు జంగా రాణి, నాలుక రామ్మూర్తి, తలగంప కరుణలతల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా, ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారనే విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని తెలిపారు. మండలంలోని కాల్వపల్లి వద్ద ఉన్న ఇసుక స్టాక్‌పాయింట్ నుండి ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. వర్షాల వల్ల మురుగు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి జరుగకుండా నియంత్రణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఎంపిడిఓ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి కుటుంబాన్ని ఆదుకుంటాం




### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, జులై 3 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని సంఘటన జరగడం బాధాకరమని,పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# టిబి వ్యాధి నిర్మూళనకు కలిసి కట్టుగా పని చేద్దాం



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో టిబి (క్షయ) వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు స్క్రీనింగ్ పరీక్షలను ముమ్మరం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఢిల్లీ నుండి జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ డా ఊర్వశి బి సింగ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 95,669 మంది వల్నరబుల్ ప్రజలను గుర్తించి ఇప్పటివరకు 6,991 మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసినట్లు తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షలను పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, టిబి నిర్ధారణకు అవసరమైన ఎక్స్‌రే యంత్రాలను ఏర్పాటు చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరీక్షలు అందుబాటులో ఉండేలా ఆర్బీఎస్‌కె వాహనాలను వినియోగిస్తామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాతీయ ఆరోగ్య మిషన్ అదనపు కార్యదర్శి డా ఊర్వసి బి సింగ్ మాట్లాడుతూ టిబిని ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యం అందించడం వల్ల వ్యాధి వ్యాప్తిని అడ్డుకోవచ్చని, నిర్ధారణ అయిన రోగులకు నిరంతర వైద్య సేవలు అందిస్తూ పర్యవేక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. నవీన్, వైద్యాధికారులు శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్




**జనగామ ప్రతినిధి, జులై 3(జనంసాక్షి):** జనగామ మున్సిపాలిటీలో పరిశుభ్రత కొరకు వందరోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. గురువారం సంబంధిత అధికారులతో 100 రోజుల యాక్షన్ ప్లాన్ పై సమీక్షించారు. జూన్ 2వ తేదీ నుండి 100 రోజుల ప్రణాళిక అమలు పరుస్తున్నామని సెప్టెంబర్ 10వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మున్సిపాలిటీ లో 30 వార్డ్ లు ఉన్నాయి. ప్రతి వార్డులలో పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులను మున్సిపల్ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ... పరిశుభ్రత పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా చేపడుతున్న పనులను కూడా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని, ముందుగా నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయుస్తున్నామన్నారు. సాయి నగర్, శివాలయం వీధి, కుర్మవాడ, అంబేద్కర్ నగర్, గిర్ని గడ్డ, సంజయ్ నగర్, రెడ్డి స్ట్రీట్, గీతా నగర్, వీవర్స్ కాలనీ లలో కాలువలను శుభ్ర పరిచామన్నారు. మురికి కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోజువారీగా తడి, పొడి చెత్త సేకరణ పై ఫోకస్ పెట్టామన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ చేపడుతూ, చెత్త చెదారం రోడ్లపై వేస్తే చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి సారిగా వేస్తే 2 వేలు, 2వ సారి చెత్త వేస్తే 5వేలు జరిమానా విధిస్తున్నామన్నారు. ప్రతిరోజూ చేపట్టిన పనులపై ఫోటో తీస్తూ రికార్డుల్లో నమోదు చేస్తున్నామన్నారు. కూరగాయల మార్కెట్ మాంసపు దుకాణాల వద్ద వ్యర్థాలను తొలగింప చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ అశ్రద్ధ చేయరాదని అధికారులకు సూచించామన్నారు. సాయినగర్ ఏరియా, హైదరాబాద్ రోడ్, హన్మకొండ రోడ్ కిరువైపులా ఉన్న పెద్ద మురికి కాలువలను శుభ్రం చేయించా మన్నారు. అలాగే సెయింట్ మెరిస్ స్కూల్ వెనుక జి.ఎమ్.ఆర్. కాలనీలో పెద్ద డ్రైనేజి లను శుభ్రపరచడం జరిగిందన్నారు. రోడ్లకు ఇరువైపులా మట్టిని, పిచ్చి మొక్కలను తొలగిస్తూ శుభ్ర పరుస్తున్నామన్నారు. జయశంకర్ కాలనీలో కచ్చ కాలువలను శుభ్ర పరిచామన్నారు. మట్టి కుప్పలు తొలగిస్తూ, మురికి కాలువలలోని సిల్ట్ ను జె.సి.బి.తో తొలగించామన్నారు. కమర్షియల్ ఏరియాల్లో రాత్రి వేళల్లో చెత్త సేకరణ చేపడుతున్నామన్నారు. ప్రజల సహకారంతో ముందుకు పోతూ స్వచ్ఛత దిశగా జనగామ మున్సిపాలిటీ ని క్లీన్ టౌన్ గా అందమైన పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

- 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి
- రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం

**సూర్యాపేట ప్రతినిధి, జూలై 3 (జనంసాక్షి) :** కేంద్రం ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పోరేట్ అనుకూల, మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు.కార్మిక వర్గం అనేక పోరాటాల ఫలితంగా లేబర్ కోడ్ లు అమలుకు ఆలస్యమైనా ప్రస్తుతం వాటిని అమలు చేసి కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.2025-26 బడ్జెట్ లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు.సామాన్యులపై భారం మోపారని అన్నారు.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఢిల్లీలో రైతుల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు.కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలిపారు.బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యల మూలంగా దేశ



వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి,ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, నరసింహారావు, రవి, గోవింద్, అంజిబాబు, జ్యోతి, శ్రీను, జహంగీర్, శ్రీకాంత్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు కాదు..ఆధారాలు చూపించండి

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిఆర్ఎస్ నేతల కౌంటర్..
- ఎవరి ఫోన్లు ట్యాప్ చేశామో ఎక్కడ ట్యాప్ చేశామో ఆధారాలు చూపించాలి..

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి/షాద్‌నగర్, జూలై 3 (జనంసాక్షి) :** గత నాలుగు రోజుల క్రితం షాద్ నగర్ నియోజకవర్గంలోని ఓ యువ నాయకుడి ఫోన్ ట్యాపింగ్ ఆధారాలన్ని మా వద్ద ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నిజంగానే ఆ ఆధారాలు మీ వద్ద ఉంటే 48 గంటలోపు రుజువు చేయాలని మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, బీఆర్ఎస్ నాయకులు సవాలు విసిరారు. లేకపోతే న్యాయపరంగా ఎదుర్కొవాదానికి సిద్ధంగా ఉండాలని అన్నారు షాద్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై మాట్లాడారు. నాలుగైదు రోజుల నుండి మీరు చేసిన ఆరోపణలు, ఆధారాలతో రుజువు చేస్తారని ఎదురు చూశాం, కానీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం, తమ ఉనికిని కాపాడుకునేందుకు, తాము చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయలేక, ప్రజలకు సమాధానాలు చెప్పలేక అసత్య ప్రచారాలకు దిగుతూ, ఇతర నాయకులపై బురదజల్లే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించడం మానేసి కేవలం రాజకీయ లబ్ధి కోసం అర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. గత కొన్ని రోజులుగా కొందరు నాయకులు, పలువురు తమకు ఇష్టమైన రీతిలో ఆరోపణలు చేస్తూ, కథనాలను రాస్తూ సంతోషపడుతున్న వారు ఆధారాలను ఎందుకు రుజువు చేయలేకపోతున్నారని దుయ్యబట్టరూ ఏదైనా అవినీతికి పాల్పడిన, తప్పుడుగా కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు, ప్రభుత్వాలు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోయారని, కేవలం




తప్పుడు ఆరోపణలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్ ట్యాపింగ్ చేశారని ఫిర్యాదు చేసిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు మర్చిపోయారని చురకలంటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఇప్పటికి ఎందుకు తెల్చలేకపోతున్నారని, ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ వ్యక్తుల వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేందుకు కంకణం కట్టుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలను మానుకొని ప్రజల సేవలో తరించాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, గుండు అశోక్, సందీప్ సింగ్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలి

**పి.ఏ.పల్లి, జూలై 3 (జనంసాక్షి) :** నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏఎన్సి రిజిస్టర్,మందుల స్టాక్ రిజిస్టర్,ఓపి,మాత, శిశు మరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా..? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె వైద్య సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం పి.ఏ.పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా భూ భారతి పై తీసుకున్న చర్యలు,సంబంధిత వ్యక్తులకు జారీచేసిన నోటీసుల వివరాలు,తదితర వివరాలను తహసిల్దార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద వచ్చిన అన్ని దరఖాస్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని,అన్ని వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, నోటీసును సైతం పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులు,ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను, వంట గదిని, టాయిలెట్లు, విద్యార్థుల చదువు,భోజనం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,పి.ఏ.పల్లి తహసిల్దార్ జయశ్రీ,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ యుగంధర్,కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి,నాయబ్ తహసిల్దార్ శివశంకర్ జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

**కొండమల్లేపల్లి, జూలై 3 (జనంసాక్షి) :** దేవరకొండ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం అర్ధ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు స్థితిగతులు గురించి అడిగి తెలుసుకొని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందిస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో నేర నియంత్రణలో భాగంగా సిసిటీవీల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ సిసిటీవీల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పి.డి.యస్ రవాణా




లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకొని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలిపారు. వారివెంట కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజలందరూ చట్టానికి లోబడి నడుచుకోవాలి

**తుంగతుర్తి, జూలై 3 (జనం సాక్షి) :** ప్రజలందరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని ఏవైనా సమస్యలు వస్తే గొడవలకు దిగకుండా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించినట్లు




తెలిపారు ఈ మేరకు సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, ముఖ్యంగా ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి అవగాహన కల్పించారు .గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు ఏర్పడితే కూర్చొని మాట్లాడి పరిష్కరించుకోవాలే తప్ప గొడవలకు దిగి ఇబ్బందులు పడవద్దు అన్నారు ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచినట్లు తెలిపారు . గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేర్వాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) :** నాలాలు పొంగకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అని హైడ్రా కమిషనర్ఏవీ రంగనాథ్ గారు అధికారులకు సూచించారు. నాలాలకు ఉన్న ఆటంకాలన్నీ తొలగితే చాలా వరకు ముంపు సమస్య తలెత్తదన్నారు. వర్షాల వేళ.. నగరంలోని పలు ప్రధాన నాలాలు, ముంపు ఉన్న ప్రాంతాలను హైడ్రా కమిషనర్ గురువారం పరిశీలించారు. నాలా ఆక్రమణలను ప్రత్యక్షంగా చూసి వెంటనే తొలగించడానికి ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు పడినప్పుడు మూసీ నదీ పరీవాహకం కంటే.. ఎక్కువ కూకట్‌పల్లి, జీడిమెట్ల నాలాలే ప్రమాదకరంగా మారుతున్నాయని గ్రహించామన్నారు. ఈ రెండు నాలాలు సాఫీగా సాగకపోవడంతో భరత్‌నగర్, మూసాపేట, బాలానగర్, జింకలవాడ, దీన్‌దయాల్‌నగర్, వినాయక్‌నగర్, కల్యాణ్ నగర్ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని.. ఈ ఏడాది ముప్పు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ నుంచి వచ్చే వరద కాలువ



ఎక్కడికక్కడ ఆక్రమణలకు గురై కుంచించుకుపోయిన విషయాన్ని హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశిలించారు. అల్వాల్ మండలం యాప్రాల్ లో నాగిరెడ్డి కుంట కబ్జాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 19 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు 6 ఎకరాల వరకూ కబ్జాకు గురైందని గ్రహించారు. చెరువు గర్భంలో పోసిన మట్టిని తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వర్షాకాలంలో విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి

- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి, జూలై 3 (జనంసాక్షి) :** రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. వర్షాకాలం సమయంలో కరెంట్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద వాతావరణం, పరిసరాలు పదునుగా ఉండి



రైతులు ప్రమాదాలబారిన పడి మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయని అన్నారు.రైతులు కరెంట్ తీగలు, స్తంభాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వ్యవసాయ సంబంధ విద్యుత్ తీగలు తెగడం లాంటి ఏవైనా సమస్యలు వస్తే రైతులు సొంతగా మరమ్మత్తులు చేయవద్దని, సంబంధిత సంభందిత అధికారులను ఆశ్రయించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేసి విద్యుత్ ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు.అత్యవసర సమయంలో పోలీసు సేవలకు డయల్ 100 కు ఫోన్ చేయవచ్చని అన్నారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

**మణుగూరు, జూలై 3 (జనం సాక్షి) :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు రక్తం దొరకక ఇబ్బంది పడిన సంఘటనలు చాలా ఉన్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం వంద పడకల ఆసుపత్రి నందు కింగ్ డోమ్స్ కల్చర్ మినిస్ట్రీస్, ఎస్ కె అంజుమనార బేగం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి వ్యక్తికి ఏదో ఒక రోజున అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరం ఉంటుంది. అందరికీ ఉపయోగపడేలా ఇలాంటి రక్తదాన శిబిరాలు పాల్గొని రక్తదానం చేయడం వల్ల మరో ప్రాణాన్నీ కాపాడిన వాళ్ళం అవుతామన్నారు. శస్త్ర చికిత్స, ప్రమాద సమయాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు రక్తం దొరకక చాలా మంది ఇబ్బంది పడిన సంఘటన ఎన్నో సందర్భాలు ఉన్నాయని అలాంటి సమయంలో మనం ఇచ్చే రక్తం తోటి వారికి సహాయం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్త దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేసిన వారవుతారని అన్నారు. రక్తదానం చేసిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ పండ్లు, పండ్ల రసాలను అందజేశారు. అనంతరం వంద పడకల హాస్పిటల్ లోని క్యాజువాలిటీ నందు రోగులని కలిసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వంద పడకల హాస్పిటల్ కి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని శానిటైజింగ్ తరచుగా చేయాలని, ఆసుపత్రీ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది రోగుల పట్ల ఆప్యాయంగా మెలగాలని తెలిపారు.

**సామాజిక సేవ..**



మణుగూరు బిటి పి ఎస్ లో విధులు నిర్వహిస్తూ మరో వైపు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎస్. కె అంజుమనార బేగం ను అభినందించారు.గతంలో ఎన్నో శిబిరాలు ఏర్పాటు చేసి 90 యూనిట్ల రక్త నిధిని సేకరించటం సంతోషకరం అన్నారు. అత్యవసర పరిస్థితిలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సునీల్ మజ్జూనేకర్, మెడికల్ సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ సాయి, గౌరీ ప్రసాద్, కంటి వైద్యులు సంజీవ్ రావు, అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు చైతన్య నాయుడు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సుబ్బారెడ్డి గ,మండల నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచండి

**శేరిలింగంపల్లి, జూలై 3 (జనంసాక్షి) :** చందానగర్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టపరిచి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బెల్ చౌరస్తా వరకు సైబర్ టవర్ నుండి హైటెక్స్ వరకు పారిశుద్ధ్య నిర్వహణ నిమిత్తం ప్రవేశపెట్టిన మూడు స్వచ్ఛ ఆటోలను సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, వైద్యాధికారి రవి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావుతో కలిసి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణను బట్టి ప్రభుత్వ అధికారుల, ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని, నగరంలోని రోడ్లు ఎంత పరిశుభ్రంగా ఉంటే అంత ఆరోగ్యకర వాతావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు నెలకొని ఉన్నట్లు భావించాల్సి ఉంటుందన్నారు. మియాపూర్ స్టేషన్ నుండి బెల్ చౌరస్తా, సైబర్ టవర్ నుండి హైటెక్స్ వరకు రోడ్లకు ఇరువైపులా పారిశుద్ధ్య నిర్వహణను చేపట్టడానికి జిహెచ్ఎంసి మూడు స్వచ్ఛ ఆటో లను అందించడం శుభ పరిణామం అన్నారు. ఆటోల ద్వారా నిరంతర పర్యవేక్షణ, రోడ్ల పరిశుభ్రత, చెత్త తరలింపు కార్యక్రమాలను చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆహ్లాదకర వాతావరణ పెంపొందించడానికి వీలు కలుగుతుందన్నారు. ఓవైపు పారిశుద్ధ్య నిర్వహణ, మరోవైపు మూడు స్వచ్ఛ ఆటోల ద్వారా మూడు కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామంగా అరికపూడి అభివర్ణించారు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు రోడ్ల పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యతనిస్తూ చెత్తను ఎక్కడికక్కడ పడవేయకుండా కేటాయించిన స్థలాలలో మాత్రమే చెత్తను పడవేయాలని సూచించారు. ఇంట్లోనైనా,



పరిసరాలలోనైనా పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో చూపించే శ్రద్ధ వారి వ్యక్తిగత వ్యక్తిత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుందని అరికెపూడి వివరించారు. శేరిలింగంపల్లి పరిధిలో ప్రతి గృహిణి, ఇంటి యజమాని చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా ప్రతిరోజు ఇంటి వద్దకు వచ్చే ఆటో ట్రాలీలలో చెత్తను వేయాలని, క్రమశిక్షణను పాటించడం ద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పాటును అందించిన వారమవుతామని అరికపూడి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నరసింహ గౌడ్, నరసింహ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
4 జూలై 2025
తెలంగాణ

# బంగారం ధరకు రెక్కలు

బంగారం భగ్గుమంటున్నది. ఇటీవల కొంత తగ్గుతూ వచ్చిన ధరలు.. మళ్లీ పైపైకి కదులుతున్నది. నిన్న భారీగా పెరిగిన ధర.. గురువారం సైతం స్వల్పంగా పెరిగింది. స్టాకిస్టులు నిరంతరం కొనుగోళ్లు జరుపుతుండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పైకి కదిలాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ.450 పెరిగి తులానికి రూ.99, 620కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.400 తులానికి రూ.99వేల మార్క్ చేరుకుంది. అదే సమయంలో వెండి రూ.1, 000 పెరిగి కిలోగ్రాముకు రూ.1,05,800 చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. డాలర్ బలహీనపడిన నేపథ్యంలో బంగారానికి డిమాండ్ పెరిగిందని.. డాలర్ ఇండెక్స్ 3.5 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయని మెహతా ఈక్విటీస్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. అలాగే, యూఎస్ ట్రెజరీ దిగుబడి (ప్రభుత్వం జారీ చేసే ట్రెజరీ బాండ్లు లేదా బిల్లులను కలిగి ఉన్న పెట్టుబడిదారులకు లభించే వార్షిక రాబడి శాతం) రెండు నెలల కనిష్టానికి పడిపోయింది. దాంతో పాటు యూఎస్ వాణిజ్య సుంకాల గడువు ఆందోళనలు మరోసారి పెరిగాయి. ఈ క్రమంలో బంగారానికి డిమాండ్‌కు దన్నుగా నిలిచాయని కలాంత్రి పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందాలు సకాలంలో ఖరారు కాని పక్షంలో సుంకాలు ప్రపంచ మార్కెట్‌లో అస్థిరతకు దారి తీసే అవకాశం ఉండగా.. ఇది బులియన్ ధరలకు మద్దతుగా నిలువనున్నది. ప్రపంచ వ్యాప్తంగా బంగారం ధర ఔన్సుకు 8.21 డాలర్లు తగ్గి 3,348.89కి చేరింది. వ్యవసాయేతర పేరోల్స్, నిరుద్యోగ డేటాతో సహా ముఖ్యమైన యూఎస్ స్థూల ఆర్థిక డేటా ఈ రోజు విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ డేటా కోసం పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ఎల్‌కేపీ సెక్యూరిటీ రీసెర్చ్ విశ్లేషకుడు వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 24 క్యారెట్ల పసిడి రూ.99,330 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,050 పలుకుతున్నది. ఇక వెండి ధర రూ.1.21లక్షలు పలుకుతున్నది.



గత కొంతకాలంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. దేశాల మధ్య ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. అయితే, బంగారం రేటు పెరుగుతుండడంతో వినియోగదారులు కొత్తగా బంగారాన్ని కొనుగోలు చేయడం లేదని హోల్‌సేల్ గోల్డ్ జ్యువెలరీ అసోసియేషన్‌కు చెందిన మహేశ్ బాఫ్నా తెలిపారు. బంగారు ఆభరణాలు, నాణేలను రీసైక్లింగ్ చేసి నగదును తీసుకొని కొత్త ఆభరణాలు కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారని.. కొంతకాలంగా ఇదే ధోరణి కనిపిస్తుందని పేర్కొన్నారు. 20శాతం మంది వినియోగదారులు పాత ఆభరణాలను మార్పిడి చేసి కొత్త ఆభరణాలను తీసుకుంటున్నారు. భవిష్యత్తులో తమ పిల్లల వివాహం దృష్ట్యా ప్రత్యేకంగా కొందరు ఈ తరహాలో కొనుగోళ్లు జరుపుతున్నారన్నారు. భవిష్యత్‌లో బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. భారత్‌లో దేశీయ బంగారంలో 11శాతం మాత్రమే రీసైకిల్ అవవుతున్నట్లుగా వ్యాపారులు చెబుతున్నారు. మిగతా బంగారం బయటి నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుపుతున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం.. గతేడాదిలో భారత్‌లో బంగారం 114.3 టన్నులు రీస్లైకింగ్ జరిగింది. అంతకు ముందు ఏడాదిలో 117.1 టన్నులుగా ఉన్నది. జవేరి బజార్‌కు చెందిన అంబికా జువ్యెలర్స్ వ్యాపారి పరాగ్ జైన్ మాట్లాడుతూ రీసైక్లింగ్ బంగారం ధరలో హెచ్చుతగ్గులతో ముడిపడి ఉందన్నారు. తాము 40శాతం రీసైకిల్ చేసిన బంగారాన్ని ఉపయోగిస్తున్నామన్నారు. ప్రస్తుతం ధరలు మండిపోతుండడంతో వినియోగదారులు రీసైకిల్‌కి వస్తున్నారని.. అదే సమయంలో పాత ఆభరణాలను కొత్త డిజైన్లుగా చేయించుకుంటున్నా రన్నారు. ఎక్కువ బంగారంతో ఉన్న వస్తువుతో రెండు ఆభరణాలను తయారు చేయించుకుంటున్నారన్నారు.

దేశంలోని అనేక పెద్ద రిటైల్ జ్యువెలరీ బ్రాండ్స్ ఆభరణాల తయారీలో రీసైకిల్ చేసిన బంగారాన్ని ఉపయోగిస్తాయి. మియా బై తనిష్క్, జాయ్ అలుకోస్, గోల్డ్ మలబార్ డైమండ్ వంటి కంపెనీలు రీసైకిల్ చేసిన బంగారాన్ని ఉపయోగిస్తాయి. ముత్తూట్ ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేయూర్ షా మాట్లాడుతూ బంగారు రీసైక్లింగ్ వ్యాపారంలో చాలా సవాళ్లు ఉన్నాయని పేర్కొన్నారు. బంగారు ఆభరణాలను రీసైకిల్ చేసినప్పుడు సరైన ధర పొందలేరని.. దీనికి కారణం అసంఘటిత రంగంలోని రీసైక్లర్లు బంగారం క్వాలిటీని సరిగ్గా పరిశీలించకపోవడమేనన్నారు. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు నిరాశకు గురవుతారన్నారు.

రీసైక్లింగ్ సమయంలో బంగారం స్వచ్ఛతను తనిఖీ చేయడం ముఖ్యమని.. దీని కోసం ముత్తూట్ గోల్డ్ పాయింట్‌ను ప్రారంభించిందని చెప్పారు. దాంతో వినియోగదారులకు బంగారాన్ని పారదర్శకంగా విక్రయించేందుకు ఓ వేదికను తీసుకువచ్చామన్నారు. ఇక్కడ ఏఆర్ఎఫ్ యంత్రాల ద్వారా శాస్త్రీయ పరీక్ష తర్వాత బంగారాన్ని తీసుకొని.. సరైన ధరను చెల్లిస్తారన్నారు. మెట్రోలు, టైర్ 2, టైర్ 3 నగరాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బంగారం దిగుమతులను తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో పాత బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ప్రధానమని ఆయన అన్నారు. ఎందుకంటే దేశ డిమాండ్‌లో దాదాపు 99 శాతం దిగుమతుల ద్వారా తీరుతుంది. ప్రైవేట్ వ్యక్తులు, దేవాలయాల వద్ద 30వేల టన్నులకుపైగా బంగారం ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేసింది. ఇందులో ఒక్క శాతం కూడా రీసైకిల్ అయినా దిగుమతులు 30-40 శాతం తగ్గుతాయని వెల్లడించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం నుంచి మార్కెట్లు లాభాల్లో ట్రేడయినా.. చివరి వరకు కొనసాగించలేకపోయాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు చివరి సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,540.74 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,850.09 గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. 83,850.09 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 170.22 పాయింట్లు పతనమై.. 83,239.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 48.10 పాయింట్లు తగ్గి 25,405.30 వద్ద ముగిసింది. అమెరికా, వియత్నాం వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాలతో భారత మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యాయి.

తొలి అర్ధభాగంలో నిఫ్టీ 25,600 పాయింట్లకు చేరింది. అయితే, చివరి గంటలో మదుపరుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. అపోలో హాస్పిటల్స్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీసీ, మారుతి సుజుకీ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే మెటల్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్, టెలికాం సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం క్షీణించాయి. ఫార్మా, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్ 0.3-1 శాతం పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్‌తో కలిపి విస్తృత సూచీలు వరుసగా మూడో సెషన్‌లో క్షీణించాయి. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ రెండురోజుల పతనాన్ని అధిగమించి 0.5 శాతం పెరిగాయి. బీఎస్‌ఈలో 140కి పైగా స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి.

## పతంజలిపై కోర్టుకెక్కిన డాబర్




డాబర్ చ్యవన్‌ప్రాశ్‌కు వ్యతిరేకంగా పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటలన్నింటినీ నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ యాడ్స్‌ను ప్రసారం చేయకుండా జస్టిస్ మిని పుష్కర్ణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తమ కంపెనీ ఉత్పత్తులను పతంజలి కంపెనీ అవమానిస్తోందంటూ డాబర్ కంపెనీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు విచారణ జరిపిన జడ్జి ప్రకటనలు జారీ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ సందర్భంగా ఆయుర్వేద గ్రంథాల్లో పేర్కొన్నట్లుగా తాము మాత్రమే చ్యవన్‌ప్రాశ్ తయారు చేస్తున్నట్లుగా పతంజలి సంస్థ ప్రకటనల్లో పేర్కొంటుందని.. ఇతర సంస్థలు మాత్రం సరైన ఉత్పత్తులు తయారు చేసే పరిజ్ఞానం లేదని ప్రకటనలో పేర్కొంది. అయితే, దీనిపై డాబర్ కంపెనీ హైకోర్టును ఆశ్రయించింది. కంపెనీ యాడ్స్‌ను నిలిపివేయడంతో పాటు తమ పరువుకు భంగం కలిగించినందుకు రూ.2కోట్ల పరిహారాన్ని సైతం ఇప్పించాలని కోరింది. కేవలం తమ ఉత్పత్తులే సరైనవని పతంజలి కంపెనీ ప్రకటనల్లో క్లెయిమ్ చేరసుకుంటోందని డాబర్ ఆరోపించింది. డాబర్ కంపెనీ తరఫున న్యాయవాదులు జవహర్ లాలా, మేఘనా కుమార్ విచారణకు హాజరయ్యారు.

కోర్టు కేసును జులై 14న మరోసారి విచారించనున్నది. ఇదిలా ఉండగా.. తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో ఇప్పటికే బాబా రామ్‌దేవ్ కోర్టుకు క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. కొవిడ్, ఇతర వ్యాధులను నయం చేయడంలో పతంజలి తప్పుడు ప్రచారం చేరస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

తప్పుదారి పట్టించే ప్రకటనలను ఆపేయాలని సుప్రీంకోర్టు పతంజలిని ఆదేశించింది. అయినా, కంపెనీ ప్రమోషన్స్‌ను ఆపకపోవడంతో పంజతలి కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణను వ్యక్తిగతంగా కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆదేశాలు పాటించకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆ తర్వాత బాబా రాందేవ్, బాలకృష్ణ క్షమాపణలు చెప్పారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు కేసు విచారణను ముగించింది. ఇదిలా ఉండగా.. హమ్‌దార్డ్ కంపెనీ 'షర్బత్ జిహాద్'పై బాబా రాందేవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయగా.. కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. కంపెనీ ఉత్పత్తులపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని మే ఒకటిన ఢిల్లీ హైకోర్టు యోగా గురువును ఆదేశించింది.

## ఆ కేఫ్ దాడిలో.. మేడిన్ అమెరికా బాంబు



గాజా నగరంలోని సముద్రతీర కేఫ్పై జరిపిన దాడిలో మేడిన్ అమెరికా బాంబును ఇజ్రాయెల్ వినియోగించినట్లు తెలుస్తోంది. అమెరికాలో తయారైన 230కేజీల ఎంకే 82 బాంబును వాడిందని నిపుణులు గుర్తించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఎలాంటి హెచ్చరికలు లేకుండా విచక్షణారహితంగా ఈ స్థాయి ఆయుధాన్ని ప్రయోగించడాన్ని.. యుద్ధనేరంగా పరిగణించే అవకాశం ఉందని వారిని ఉటంకిస్తూ రాసుకొచ్చింది. జెనీవా ఒప్పందంలో భాగంగా అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం.. పెద్దఎత్తున పౌరనష్టానికి దారితీసేలా సైనిక శక్తిని వినియోగించడంపై నిషేధం ఉంది.

"ఇలా భారీస్థాయి బాంబును ఉపయోగించడం వల్ల అక్కడి పౌరులు చాలామంది చనిపోతారని, వికలాంగులు అవుతారని సైన్యానికి కూడా తెలిసి ఉంటుంది. రద్దీగా ఉండే కేఫ్పై ఇంత పెద్ద ఆయుధాన్ని ఉపయోగించడమనేది చట్టవిరుద్ధం, విచక్షణారహిత చర్యగా పరిగణిస్తారు. దీనిని యుద్ధనేరంగా పరిగణించి దర్యాప్తు చేయాలి" అని హ్యూమన్ రైట్స్ వాచ్కు చెందిన గెర్రీ సింప్సన్ డిమాండ్ చేశారు. పౌరులపై అలాంటి దాడి జరపడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని యూనివర్సిటీ ఆఫ్ కొపెన్హాగెన్కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మార్క్ చాక్ ఖండించారు.

గాజా సిటీలోని పోర్ట్ వద్ద ఉన్న అల్ బాఖా కేఫ్ వద్ద ప్రజలు భారీ ఎత్తున జనం గుమిగూడి ఉన్న సమయంలో సోమవారం ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. 20 నెలలుగా సాగుతున్న యుద్ధ సమయంలోనూ ఈ కేఫ్ తెరిచే ఉండేది. ఇంటర్నెట్ సౌకర్యం కోసం, ఫోన్లు ఛార్జింగ్ కోసం చాలా మంది ప్రజలు ఇక్కడ గుమిగూడారు. ఆ సమయంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా బాంబు వేసిందని, దాంతో భూకంపం వచ్చినట్లుగా అనిపించిందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఆ -ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోయారు.

**రాత్రికిరాత్రే గాజాలో 82 మంది మృతి..**

గాజాలో మారణహోమం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వైమానిక దాడులు, కాల్పుల్లో రాత్రికిరాత్రే 82 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. అందులో 38 మంది మానవతా సహాయం కోసం ఎదురుచూస్తున్నవారని హమాస్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. హమాస్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలైన దగ్గరినుంచి 57 వేలమందికి పైగా గాజా పౌరులు మృతి చెందారని తెలిపింది.

## రష్యాకు మద్దతుగా మరో
## 30 వేల మంది కిమ్ సేనలు..!



ఉక్రెయిన్పై జరుగుతున్న యుద్ధంలో రష్యాకు మద్దతుగామరో 30,000 మంది వరకు సైనికులను పంపేందుకు ఉత్తర కొరియా సిద్ధమైంది. కీవ్ ఇంటెలిజెన్స్ వర్గాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని అమెరికా ఛానెల్ సీఎన్ఎన్ వెల్లడించింది. రానున్న కొన్ని నెలల్లో ఈ సైనిక బృందాలు రష్యాలోని యుద్ధరంగానికి చేరుకోనున్నాయి. గతేడాది క్రస్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు చొచ్చుకురావడంతో.. నవంబర్ లో దాదాపు 11,000 మంది సైనికులను కిమ్ ప్రభుత్వం పంపించింది. అందులో సుమారు 4,000 మంది వరకు యుద్ధ భూమిలో చనిపోవడమో.. గాయపడటమో జరిగిందని సీఎన్ఎన్ వెల్లడించింది.

ఉత్తర కొరియా నుంచి సైనికులను రవాణా చేసేందుకు ఇప్పటికే రష్యా ట్రాన్స్పోర్ట్ విమానాలు సిద్ధమవుతున్నాయని ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. వీరిని సైబిరియా మీదుగా ఉక్రెయిన్లోకి చేర్చనున్నాయి. గతేడాది సైనికులను తరలించేందుకు వాడిన నౌక ఒకటి తిరిగి రష్యా ఓడరేవులో లంగరు వేయడం, ఉత్తరకొరియా సునాన్ ఎయిర్పోర్టులో మాస్కో కార్గో విమానం కనిపించడం అనుమానాలను బలపరుస్తోంది.

ఇటీవల ఉక్రెయిన్ రక్షణమంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ మాట్లాడుతూ కిమ్ జోంగ్ ఉన్ తన అత్యున్నత దళాలను రష్యాకు సహాయంగా పంపించి స్వదేశాన్ని సమస్యల్లో పడేస్తున్నారన్నారు. అంతేకాదు.. ప్యాంగ్యాంగ్ సేనలను చూస్తే.. రష్యా సొంత సైనిక సమీకరణలో సమస్యలు ఉన్న విషయం తెలుస్తోందని చెప్పారు.

ఉత్తరకొరియా-రష్యాల మధ్య సైనిక సహకార ఒప్పందం జరిగి ఏడాది పూర్తయింది. ఈసందర్భంగా ప్యాంగ్యాంగ్లోని గ్రాండ్ థియేటర్ లో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఉత్తర కొరియా సైనికులు రష్యా సరిహద్దులో చేసిన పోరాటాలను గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉ.కొరియా నియంత కిమ్ సహా రష్యా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాల్లో విమానం.. నేలపై రెక్క విడిభాగం..!

### విమానం గాల్లో ఉండగానే దాని రెక్కలోని ఓ భాగం ఊడిపోయి



రోడ్డుపై పడిన ఘటన అమెరికాలో నార్త్ కరోలినాలో చోటు చేసుకొంది. ఈ విషయాన్ని అమెరికాలోని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కూడా ధ్రువీకరించింది. మంగళవారం రాత్రి హార్ట్స్ఫీల్డ్- జాక్సన్ అట్లాంటా ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నుంచి డెల్టా ఫ్లైట్ నెంబర్ 3247 బోయింగ్ 737-900 విమానం నార్త్ కరోలీనాలోని రెలీ-దర్హం ఎయిర్ పోర్టుకు బయల్దేరింది.

ఈ విమానం ప్రయాణం మొత్తం సాఫీగానే సాగింది. కానీ, రెలీ ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ సమయంలో అత్యంత కీలకమైన విమానం రెక్కలోని ఫ్లాప్కు సంబంధించిన విడిభాగం ఊడిపోయింది. ఇది కింద ఉన్న రోడ్డు మార్గంపై పడింది. అదృష్టవశాత్తు విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆ సమయంలో 109 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది దానిలో ఉన్నారు. ఎయిర్ పోర్టులో సదరు విమానం ఎడమ రెక్క వెనుక ఫ్లాప్లో కొంత భాగం కనిపించలేదు. పూర్తి స్థాయి తనిఖీలు నిర్వహించగా.. ప్రయాణం సమయంలోనే ఆ భాగం ఊడిపోయి మార్గం మధ్యలో పడిపోయినట్లు గుర్తించారు. ఈ ఘటనపై డెల్టా ఎయిర్లైన్స్ ఎస్ఏకు సమాచారం అందించింది. దీనిపై బుధవారం ఎస్ఏఏ స్పందిస్తూ.. రెలీలోని ఓ మోటార్వేలో వింగ్ ఫ్లాప్ ని విడిభాగం దొరికిందని ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. దీనిపై డెల్టా ఎయిర్లైన్స్ స్పందిస్తూ దర్యాప్తునకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని చెప్పారు. ఫ్లాప్స్ అనేవి విమానం రెక్క వెనకభాగంలో ఉంటాయి. వీటిని కదిలించే అవకాశం ఉంటుంది. ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో విమానం లిఫ్ట్, డ్రాగ్ను నియంత్రించడానికి వీటిని వినియోగిస్తారు. వీటి నియంత్రణలు పైలట్ చేతిలో ఉంటాయి. ఇటీవల కాలంలో బోయింగ్ విమానాల్లో భద్రతా లోపాలు తరచూ బయటపడుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని బోయింగ్పై న్యాయస్థానంలో కేసులు వేసిన సంస్థలో పనిచేసే న్యాయవాదికి చెందిన బీచ్ హౌస్ ఎదుటే డెల్టా ఎయిర్లైన్స్ విమానం ఫ్లాప్ పడిపోవడం కొసమెరుపు. ఫ్లాప్ ఊడిపడిన ఘటనలో ఎవరూ గాయపడలేదు.

## 'ఇంధనం నిషేధం'పై దిల్లీ వెనకడుగు

### పాత వాహనదారులకు ఊరట



కాలం చెల్లిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిషేధించాలని తీసుకున్న నిర్ణయంపై ఢిల్లీ సర్కార్ వెనకడుగు వేసింది. పాత వాహనాలను గుర్తించి వాటికి ఇంధనం నిలిపివేసే వ్యవస్థ ప్రస్తుత పరిస్థితుల్లో ఆచరణలో సాధ్యం కాదని పేర్కొంది. ఇందుకు అనేక సాంకేతిక సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రారంభించిన కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంటు లేఖ వాసింది. దీంతో దేశ రాజధానిలోని పాత వాహన దారులకు భారీ ఊరట కలిగినట్లయ్యింది.'కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం నిలిపివేసే ఆదేశాల అమలును తక్షణమే నిలిపివేయాలని కమిషన్ను కోరుతున్నాం. ఎన్సీఆర్ వ్యాప్తంగా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ క్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేవరకు దీన్ని నిలిపివేయాలి. వాయు నాణ్యతను యెరగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది" అని సీఏక్యూఎంకు రాసిన లేఖలో ఢిల్లీ పర్యావరణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 'ఇంధనం 'నిలిపివేత ఆచరణలో సాధ్యం కాదన్నారు.దేశ రాజధానిలో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. కాలం చెల్లిన వాహనాలకు బంకుల్లో ఇంధనం పోయకుడదని నిర్ణయించింది. 10 ఏళ్లు పైబడిన డీజిల్, 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలకు బంకుల్లో ఇంధనం నిలిపివేయాలన్న ఈ నిర్ణయం జులై 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో పునరాలోచనలో పడిన చెల్లీ సర్కార్.. కొత్త విధానాన్ని తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డ సంచలే ముద్దు




**వరంగల్ ఎంజీఎం, జూలై 3 (జనంసాక్షి):**
అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ బ్యాగులు వద్దు గుడ్డ సంచులు మరియు టిఫిన్ బాక్స్ లే ముద్దు" అంశంపై ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూజేందర్ రెడ్డి మరియు పోగ్రామ్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం 90 మైక్రాల కన్నా తక్కువగా మందం గల సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాగ్స్ ను ఎప్పుడో బ్యాన్ చేసిందని కానీ ఇప్పటికీ అది చలామణిలో ఉన్నాయని సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వల్ల పర్యావరణం ముఖ్యంగా కాలువలు, చెరువులు, నదులు కలుషితమవుతున్నాయని అలాగే భూమి ఇతర జంతువులకు కూడా నష్టం వాటిల్తునదని దీని దీనికోసం ప్రతి ఒక్కరూ విధిగా బట్ట సంచులు మరియు ఇతర సామాగ్రి తీసుకెళ్లి ప్లాస్టిక్ బ్యాగులను వాడటం మానేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు మేలు చేసిన వారు అవుతారని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం నడుము బిగించాలని ముఖ్యంగా వాలంటీర్లను చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుజేందర్ రెడ్డి మరియు కోడిమాల శ్రీనివాసరావు, పోగ్రామ్ అధికారి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత ,సంజీవ ,నవీన్, సంధ్య రాణి ,రమాదేవి, శ్రీకాంత్, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాకేత్, క్రాంతి ,సాత్విక్, చిరంజీవి మరియు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ఎఫెక్ట్.. లక్షకుపైగా ఉద్యోగాల కోత

ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా 2019లో మొదలైన ఈ కోతలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

ఈ ఏడాది కూడా వందలాది కంపెనీలు.. లక్షలాది మంది ఉద్యోగులను తొలగించాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు విడతల వారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. ఖర్చుల తగ్గింపు, కంపెనీల పునర్వ్యవస్థీకరణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యాప్తి వంటి కారణాలతో ఈ ఏడాది ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా లక్షకు పైగా టెక్ ఉద్యోగాలకు కోత పడింది. దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా నిన్న వేలాది మందిపై వేటు వేసింది. ప్రధానంగా గేమింగ్ యూనిట్లలో 9,100 మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు.

**మైక్రోసాఫ్ట్‌లో 9 వేల మందికి ఉద్వాసన**

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగుల తొలగింపును చేపట్టింది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 4 శాతానికి తక్కువ కాకుండా తొలగించాలని నిర్ణయించింది. దీంతో సుమారు 9 వేల మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ తొలగింపులు, గేమింగ్ విభాగాల్లో ఉండనున్నాయి. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరి, జూన్ నెలల్లో కూడా పనితీరు



ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

**ఇంటెల్‌లో 20 శాతం కోత**

మరోవైపు, చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 20 శాతం వరకు కోత విధించేందుకు సిద్ధమవుతోంది. జూలై మధ్యలో ఈ తొలగింపులు ఉండనున్నట్లు తెలిసింది. చిప్ డిజైన్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లేఆఫ్స్‌కు ప్రభావితం కానున్నారు. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పనిచేయడమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్-బు టాన్ పేర్కొన్నారు. అమెజాన్, గూగుల్, మెటా వంటి ఇతర అగ్రశ్రేణి ఐటీ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. అమెజాన్ తన బుక్స్, కిండిల్ విభాగాలతో పాటు పలు ఇతర టీమ్‌లలో వందమంది వరకూ ఉద్యోగులను తగ్గించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఖర్చు తగ్గింపు ప్రణాళిలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14,000 మందిని తగ్గించాలని యోచిస్తోంది. అంటే దాదాపు 13 శాతం అన్నమాట.

**ఐబీఎమ్‌లో 8 వేల మందిపై వేటు..**

టెక్ దిగ్గజం ఐబీఎమ్ కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేసినట్లు తెలిసింది. లేఆఫ్స్‌కు గురైన వారిలో ఎక్కువ భాగం హెచ్‌ఆర్ విభాగంనుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్‌ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ (వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు.

**ఇన్ఫోసిస్‌లోనూ..**

భారత ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ కూడా అంతర్గత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన 240 మంది ఎంట్రీ-లెవల్ ఉద్యోగులను తొలగించింది. కొన్ని నెలల క్రితం ఇదే కారణంతో దాదాపు 300 మంది ఫ్రెషర్లను తొలగించడం గమనార్హం. వీరిలో చాలామంది రెండేళ్లకు పైగా నిరీక్షించి 2024 చివర్లో ఉద్యోగంలో చేరినవారే కావడం గమనార్హం. గూగుల్ కూడా తన ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోమ్ విభాగాల్లో వందలాది మందిని తొలగించింది. టిక్‌టాక్ దాని డబ్లిన్ కార్యాలయంలో 300 మందిని (10 శాతం) తొలగించింది. ఇక ఓలా ఎలక్ట్రిక్ కూడా ఐదు నెలల్లో దాదాపు వెయ్యి మందిపై వేటు వేసింది. హెచ్‌పీలో 2 వేల మందిని, సేల్స్‌ఫోర్స్ వెయ్యి మంది ఉద్యోగులపై వేటు వేశాయి. బ్లూ ఆరిజన్ ఇంజినీరింగ్ విభాగంలో వెయ్యి మందిని తొలగించింది. సిమెన్స్ 5,600 మందిపై వేటు వేసింది.

టెక్ కంపెనీలు ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ, మరోవైపు ఏఐ సంబంధిత నైపుణ్యాలు ఉన్నవారికి పెద్దపీట వేస్తున్నాయి. చాలా కంపెనీలు ఏఐ, ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్ ఆధారంగా తమ కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించుకుంటున్నాయి. దీంతో సాధారణ ఉద్యోగాలకు గండిపడుతోందని, ఏఐ ఆధారిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**రాయికల్ జూలై 3 (జనంసాక్షి):** రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో గురువారం రోజున ,యుపిఎస్, అప్పర్ ప్రైమరీ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్‌లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ పరిశీలన తర్వాత బోధనలో గాని, పాఠశాల రెడి నెస్ లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారందరికీ కలెక్టర్ సూచనలు తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చిరంజీవి తహసిల్దార్ నాగార్జున ఈఆర్ఓ లక్ష్మణ్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు

- నాలుగు వేదాలు చదివే పాఠశాల వేములవాడలోనే
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 3 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దేశా వ్యాప్తంగా మొట్టమొదటి సరిగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు జరుగుతుంది. విద్వత్ సదస్సులో భాగంగా వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు జరగనున్నాయి. దేశవ్యాప్త వేద పండిత విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొననున్నారు.పరీక్షల ప్రారంభం కోసం ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి హాజరయ్యారు.శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి,విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఓపెన్ షాపులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేదస్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలో వేములవాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక్క వేములవాడ లోనే ఉందన్నారు.వేద పండితులకు జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలు రాజన్న సన్నిధిలో నిర్వహించడం అభినందనీయ మాన్నారు. గతంలో తిరుమల తిరుపతిలో నిర్వహించే పరీక్షలు నేడూ రాజన్నసన్నిధిలో నిర్వహించి వారికి పట్టాలు పంపిణీ చేయడం మన ప్రాంత అదృష్టమన్నారు.ఇందుకు సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు.భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని,హైందవ సంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోనే ఇతర దేశాలు ఆచరిస్తున్నాయన్నారు.రాజన్న ఆశీస్సులతో దేవాలయ విస్తరణ,అభివృద్ధి చేస్తున్నమన్నారు.ప్రజా ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి మొదటి దశలో రూ.150 కొట్లు కేటాయించడం జరిగిందన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతు లు కల్పించడం కోసం కృషి చేస్తామన్నారు.రాజన్న ఆలయాన్ని 4 ఎకరా ల్లో విస్తరణ చేస్తున్నమని, ఇలాంటి సందర్భంలో జాతీయ స్థాయిలో నిర్వహించే వేద పరీక్షలు వేములవాడ రాజన్న సన్నిధిలో నిర్వహించడం శుభశుచకమన్నారు. రాజన్న ఆలయానికి మరింత ప్రచారం లభిస్తుం దనీ, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు గోషాలలో వేములవాడలో ఒకటి నిర్మిస్తున్నమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సువిశాలమైన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థల సేకరణ చేయడం జరిగిందనీ, త్వరలోనే అధునాతన గోశాల నిర్మాణం చేపడతనన్నారు .

గత అసెంబ్లీ సమావేశంలో వేములవాడలో వేద యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సీఎంరేవంత్ రెడ్డి నీ కోరడం జరిగిందన్నారు.అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూరాజన్న ఆలయం ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరా జిల్లుతుందన్నారు.నేను చాలా సార్లు ఆ స్వామి వారిని దర్శించుకువడం జరిగిందని, ఆలయానికి చాలా ప్రాచీన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ప్రభుత్వం తలపెట్టిన రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి ఆటంకం లేకు డా విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి,ఆలయ ఏఈఓలు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచారాలను అరికట్టండి

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ డిమాండ్




**ఖమ్మం (జనంసాక్షి):** మహిళలపై జరుగుతున్న అత్యా చారాలు ముఖ్యంగా మైనర్లపై జరు గుతున్న అత్యాచారాలను –అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయని ఖమ్మంజిల్లాలో ఒకే రోజు వెలుగు చూసిన రెండు ఘటనలు ఆలోచింప జేస్తున్నాయని ఆమె తెలిపారు. గురువారం పోటు కళావతి మహిళాస మాఖ్య జిల్లా నాయకురాలు తాటి నిర్మల ఈ మేరకు ఈ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. బోనకల్ మండలంలో మూడవ తరగతి చదువుతున్న బాలికపై లైంగిక దాడి జరగగా, కామేపల్లి మండలంలో 15ఏళ్ల బాలిక గర్భం దాల్చడం శోచనీయమన్నారు. చట్టాలను దుర్విని యోగం చేస్తున్నారని ఏదో ఒక రూపంలో నిందితులు బయటకు రావడంతో ఇటువంటి ఘటనలు పెరిగిపోతు న్నాయన్నారు. ఫాస్ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి అత్యాచార నిందితులకు రోజుల్లోనే శిక్ష పడేవిధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయిలోనే అత్యాచారాలు మొదలైతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అశ్లీల సాహిత్యం, వీడియోలు యువతను పెడమార్గం పట్టిస్తున్నాయని వారు తెలిపారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ రెండు ఘట నలకు సంబంధించి తక్షణం కేసులు నమోదు చేయడంతో పాటుమానవ హక్కుల సంఘాలు సుమోటాగా స్వీకరించి విచారిం చాలని కళావతి, నిర్మల కోరారు.

## డ్రగ్స్‌కు బానిసలు అయితే జీవితం అంధకారం

- జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు
- ఎస్.పి కాంతిలాల్ పాటిల్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జులై 3 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువులను విస్మరించి, డ్రగ్స్‌కు (మాదక ద్రవ్యాలకు)అలవాటు పడితే వారి జీవితాలు అంధకారమై, భవిష్యత్తు లేకుండా పోతుందని జిల్లా పోలీస్ అధికారి కాంతిలాల్ పార్టీ అన్నారు. గురువారం కొమరం భీమ్ జిల్లాలో గల వివిధ పాఠశాలలు, కళాశాలలో డ్రగ్స్ పై అవగా హన సదస్సులు నిర్వహించినట్లు వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సుల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నట్లు తెలిపారు. డ్రగ్స్ చట్ట పరమైన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పని చేస్తు ందని తెలిపారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు డ్రగ్స్ వాడితే కలిగే దుష్ఫలితాలపై వివరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్‌యు, లింగాపూర్ రెబ్బెన త్రిర్యాని కాగజ్నగర్, ఇస్గాం పెంచికల్పేట్ కౌటాల సిర్పూర్‌టి చింతల మన పెల్లి బెజ్జూర్ మండలాలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు వివరించారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ

- ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్




**వరంగల్ ప్రతినిధి, జూలై 3 (జనంసాక్షి) :** విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో విపత్తుల శాఖ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్లు వసీం ఇక్బాల్, డాక్టర్ గౌతమ్ కృష్ణా, సంద్రా, అనుపమా, వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలపై కూడా చర్చించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, విపత్తుల సమయంలో చేపట్టే చర్యలు, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30 వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేత

- కవ్వాల్ టైగర్ రిజర్వు అటవీ సంరక్షణాధికారి ఎస్.శాంతారామ్

**మంచిర్యాల ప్రతినిధి, జూలై 3 (జనంసాక్షి):** జాతీయ పులుల సంరక్షణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంతో పాటు పులుల సంరక్షణ దిశగా సెప్టెంబర్ 30వ తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ మూసివేయడం జరుగుతుందని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్టు క్షేత్ర సంచాలకులు, అటవీ సంరక్షణాధికారి ఎస్. శాంతారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో పులుల ఆవాసాలు, పర్యావరణ వ్యవస్థ, భద్రతా సమస్యలు, పునరుత్పత్తి, వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో ఏర్పడే ఇబ్బందులు, వరద ప్రభావం కారణంగా పర్యాటకులు, అటవీ సిబ్బందికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పులులు సహా అనేక వన్యప్రాణుల జాతుల సంతానోత్పత్తికి వర్షాకాలం ముఖ్యమైనదని, కోర్ జోన్ మూసివేత కారణంగా వన్యప్రాణులు పునరుత్పత్తికి, పిల్లలను పోషించుకోవడానికి వీలు ఉంటుందని తెలిపారు. ఇదే సమయంలో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను మరమ్మత్తు చేయడానికి, రాబోయే పర్యాటక కాలానికి సిద్ధం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుండి తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, వన్యప్రాణుల ప్రేమికులు, పర్యాటకులు వన్యప్రాణుల సంరక్షణ కొరకు చేపట్టిన మూసివేతకు సహకరించాలని తెలిపారు.

## గత పాలకులు ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డారు

- ఆనాడూ మేం చెప్పిందే నిజం .. బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉంది
- అందుకే స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరిగినా ఆనాడు బిజెపి నోరు మెదపలేదు
- విచారణ జరిపించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరుకు ఫిర్యాదు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 03 (జనంసాక్షి) :** గత పాలకులు నగరంలో అభివృద్ధి పనుల పేర ప్రజాధనం దుర్వినియోగం చేశారని అంచనాలు విచ్చలవిడిగా పెంచి అశాస్త్రీయంగా నాణ్యతా లోపంతో పనులు చేయడం వల్ల రెండు సంవత్సరాలు గడువక ముందే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని వీటి మీద విచారణ జరిపించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు కలెక్టర్ కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆనాడు కాంగ్రెస్ పార్టీ స్మార్ట్ సిటీ పనులు , కూడళ్ల సుందరీకరణ పనులలో నాణ్యత లోపిస్తుందని కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేస్తే బిజెపి మాత్రం ఒక్క రోజు కూడా నోరు మెదపలేదని అందుకే ఆరోజే మేము వీరిద్దరి మధ్య చీకటి ఒప్పందం ఉందని గుర్తించామని అదే నిజమైందని నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగర అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు రాలేదని బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలోని స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా 159.24 కోట్లు విడుదల చేసిందని, సిఎం అస్యూరెన్స్ పనులకు సంబంధించి ముప్పై రెండు కోట్లకు గ్రాంట్ ఇచ్చిందని, పట్టణ ప్రగతికి సంబంధించిన రెండున్నర కోట్లు చెల్లించిందని, కానీ బిజెపి నాయకులు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తుందని రాబోయే రోజుల్లో బల్దియాపై కాంగ్రెస్ జండా ఎగురవేయడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, చర్ల పద్మ, కట్ల సతీష్ , దన్నా సింగ్, ఖంరోద్దీన్, షబానా మహ్మద్, జ్యోతి రెడ్డి, ముల్కల కవిత, తిరుమల, నెల్లి నరేష్ , వంగల విద్యాసాగర్ పాల్గొన్నారు.

## అమెరికాలో తెలంగాణ కానిస్టేబుల్‌కి అంతర్జాతీయ మిడిల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 3 (జనంసాక్షి):** అమెరికాలో తెలంగాణ కానిస్టేబుల్‌కి అంతర్జాతీయ మెడల్ కామారెడ్డి పోలీస్ గర్వకారణం కామారెడ్డి జిల్లాకు చెందిన కానిస్టేబుల్ మొహమ్మద్ బాబా, ప్రస్తుతం ఐజిపి స్పోర్ట్స్, హైదరాబాద్‌లో అటాచ్‌డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2025 జూన్ 27నుంచి 2025 జులై 6 వరకు అమెరికా, బర్మింగ్‌హామ్ నగరంలో నిర్వహిస్తున్న వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్2025లో పాల్గొన్నారు.షాట్‌పుట్ ట్రాక్ అండ్ ఫీల్డ్ వయో వర్గంలో మన రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన, బ్రాంజ్ మెడల్ సాధించి దేశానికి, రాష్ట్రానికి, మన జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీయం. రాజేష్ చంద్ర ఇది కామారెడ్డి జిల్లా పోలీస్‌కు గౌరవకారణం. ప్రతిభావంతులకు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అంటూ అభినందనలు తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరఫున కానిస్టేబుల్ మొహమ్మద్ బాబాకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సారెస్పీ కెనాల్ కాలువల భూములు కబ్జా

- పట్టించుకోని సంబంధిత అధికారులు



**ముత్తారం జులై 03 (జనంసాక్షి):** ఎస్సారెస్పీ కాలువల భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తూ సాగు భూములుగా మారుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మానేరు వరకు ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ కాలువలను కొం తమంది అక్రమార్కులు యథేచ్ఛగా అక్రమంగా కబ్జా చేస్తూ ఎస్సారెస్పీ కాలువల ఆనవాళ్లు లేకుండా చేస్తూ సాగుభూములుగా మారుస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మానేరు వాగు వరకు ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ భూములను ట్రాక్టర్లతో కాలువలను పూడ్చి వేస్తూసాగు చేసుకుంటున్నారు. కాలువల ద్వారావ్యవసాయ పంటలకు సాగునీరందించే కెనాల్ కాల్వలను పూడ్చి వేస్తూ కబ్జాలు చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఎస్సారెస్పీ భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపర మైన చర్యలు తీసుకొని కెనాల్ కాల్వ భూములను కెనాల్ నీళ్లు విధంగా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు



- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ జులై 3 (జనంసాక్షి) :** జూలై 1 నుండి జూలై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రెస్క్యూ టీమ్ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని మిని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాల కార్మికులు పని చేసే ప్రాంతాల్లో వారి ని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని హోటళ్ళు, పూల దుకాణాలు, మెకానిక్ షాపులు, నిర్మాణ రంగం, భిక్షాటన, ఇటుక బట్టీలు, ఇతర చోట్ల, ప్రమాదకర ప్రాంతాలలో పని చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి రెస్క్యూ టీమ్ అధికారులు తనిఖీలు నిర్వహిం చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారి పై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికుల పిల్లల ను బాలల సం రక్షణ కమిటీకి అప్పగించి వారి సంక్షేమంకు చర్యలు తీసుకో వాలని సూచిం చారు. బాలలు పాఠశాల, కళాశాలలో ఉండాలని, పనిలో ఉండవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరాల లోపు, 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలలను పని లో పెట్టుకున్నా, వారిని లైంగికంగా వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారికి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కి సమాచారం అందించాలని అన్నారు. జులై 1 నుండి జులై 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరే షన్ ముస్కాన్ లో తప్పి పోయిన, నిరాదరణకు గురైన, పనిలో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు. గుర్తించిన బాల కార్మికుల సంరక్షణ, వారికి విద్య అందించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి డి. ఇందిరా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, జిల్లా మహిళా,శిశు సంక్షే మ శాఖ అధికా రిణి జరీనా బేగం, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంక రాచారి, బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ , రెస్క్యూ టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ అరికట్టడం కోసం స్పెషల్ డ్రైవ్

- పట్టణ సిఐ జీ.సంతోష్ కుమార్



**తాండూరు జులై 3(జనంసాక్షి):** మైనర్ డ్రైవింగ్ అరి కట్టడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని పట్టణ సిఐ జీ.సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి , డి.ఎస్.పి బాల కృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల స్కూల్స్ వద్ద మైనర్ డ్రైవింగ్ అరికట్టడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడుపుతూన్న 18 సం లోపు ఉన్న 20 మంది పైన వారికి వాహనాలను నడపడానికి ఇచ్చిన వాహన యజమానుల పైన యం.వి యాక్ట్ నందు కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగిందన్నారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడపకుండా సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులకు , వారి తల్లి తండ్రులకు తగు సూచనలు చేయాలి. వాహనాలు నడుపుతూ మైనర్ విద్యార్థులు పట్టుబడితే సంబధిత విద్యా సంస్థల పైన కూడా చట్టరీత్యా చర్యలు తప్పవనిహెచ్చరించారు.

## ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

- నిర్మాణ దశలో ఉన్న పనులను నెలలోపు వేగవంతంగా పూర్తి చేయాలి
- పలు గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**రాయికల్ జులై (జనంసాక్షి):** రాయికల్ మండలం గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలోని ఉన్న హెల్త్ సబ్ సెంటర్ , బోర్నపల్లి యు పిఎస్, స్కూల్ పాఠశాలను, రాయికల్ మండల కేంద్రంలో ఉన్న సామా జిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. బోర్నపల్లి ,యుపిఎస్, అప్పర్ ప్రైమరీ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ..పాఠ శాలలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగిం చాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదే శాలు జారీ చేశారు . పాఠశాలలోని బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్‌లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసు కోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ పరిశీలన తర్వాత బోధనలో గాని, పాఠశాల రెడి నెస్‌లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారందరికీ కలెక్టర్ సూచనలు తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది. గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఇటిక్యాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి. వేగమాంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ.పి. సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరా లు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు. అని అడిగి తెలుసుకు న్నారు. రోగులకు డైట్ ఫుడ్ అందించాలి. పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహా ర పదార్థాలు అందించాలి. ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరియాఆరో గ్య కేంద్రంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచిం చారు.కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్. రామకృష్ణ , తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఈపిఆర్ఓ లక్ష్మణరావు, సిబ్బంది , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఫుట్‌బాల్ ప్లేయర్ డియోగో జోటా మృతి



స్పెయిన్‌లోని జమోరా ప్రావిన్స్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్రీడాకారు డు డియోగో జోటా గురువారం మృతి చెందాడు. మార్కా నివేదిక ప్రకారం సనాబ్రియాలోని జమోరా ప్రాంతానికి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. పోర్చుగల్‌లోని పెనాఫీల్‌కు చెందిన డియోగో జోటా తన సోదరుడు ఆండ్రీతో కలిసి ట్రవెల్ చేస్తున్న టైంలో ప్రమాదం జరిగింది. వారు వెళ్తున్న క్రమంలోనే కారు ప్రమాదానికి గురైంది. కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ మంటల ధాటికి చుట్టుపక్కల ప్రదేశం కూడా ఎఫెక్ట్ అయినట్టు స్థానికులు చెబుతున్నారు. డియోగో జోటాకు పది రోజుల క్రితమే రూట్ కార్డోసోతో వివాహమైంది. డైలీ మెయిల్ ప్రకారం, కాస్టిల్లా, లియోన్ ప్రాంతంలో ని పోలీసు వర్గాలు కూడా ఈ ప్రమాదాన్ని నిర్ధారించాయి. "జమోరాలోని సెర్నాడిల్లా మునిసిపాలిటీ లోని A-52 65 కి.మీ. వద్ద వాహనం ప్రమాదానికి గురైనట్టు 1-1-2 కాస్టిల్లా వై లియోన్ ఆపరేషన్స్ రూమ్‌కు చాలా కాల్స్ వచ్చాయి. కారు ప్రమాదంలో చిక్కుకొని కాలిపోయినట్లు చెప్పారు" అని ఒక ప్రకటనలో అధికారులు తెలిపారు. "అక్కడి నుంచి, మోంబుయ్ హెల్త్ సెంటర్ నుంచి మెడికల్ ఎమర్జెన్సీ యూనిట్, ప్రైమరీ కేర్ మెడికల్ స్టాఫ్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. స్పాట్‌లోనే ఇద్దరు వ్యక్తుల మరణించినట్టు నిర్ధారించారు." పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య చీఫ్ పెడ్రో ప్రోయెంకా ఈ ఘటనపై స్పందించారు. "ఈ ఉదయం స్పెయిన్‌లో డియోగో జోటా, ఆండ్రీ సిల్వా మరణించారని తెలిసింది. ఇది పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య, మొత్తం పోర్చుగీస్ ఫుట్‌బాల్‌కు తీరని నష్టం." అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. "చాలా కాలంగా డియోగో జోటా అద్భుతమైన ఆడగాడు. జాతీయ A జట్టుకు దాదాపు 50కుపైగా ట్రోఫీలు అందించాడు. డియోగో జోటా ఒక అసాధారణ వ్యక్తి, అన్ని సహచరులు, ప్రత్యర్థులను గౌరవించేవాడు. నా తరపున, పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య తరపున, డియోగో, ఆండ్రే సిల్వా కుటుంబ సభ్యులు, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను."అని అన్నారు. జూన్ 28న రూట్ కార్డోసోను జోటా వివాహం చేసుకున్నారు. ఇంతలోనే ఈ ప్రమాదం జరగడం అతను ప్రాణాలు కోల్పోవడం ఆయన కుటుంబ సభ్యులను, అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

## భారీ సిక్సలతో రెచ్చిపోతున్న వైభవ్ సూర్యవంశీ



వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఆడుతున్నాడు. అక్కడ తనలోని మరో కోణాన్ని చూపిస్తూ, భారీ సిక్సలతో రెచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో జట్టుకు విజయాలు అందిస్తూ సంచలనంగా మారాడు. అండర్ 19 సిరీస్‌లోని మూడవ వన్డేలో కేవలం 14 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ, ఆ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏకంగా 24 మంది బ్యాటర్ల కంటే రెండు అడుగులు ముందున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. భారత్ యు19 వర్సెస్ ఇంగ్లాండ్ యు19 మధ్య జరుగుతున్న యూత్ సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టడంలోనూ, తన స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థులను భయపెడు తూ దూసుకెళ్తున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 6 ఫోర్లు, రికార్డుస్థాయిలో 9 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ ఏకంగా 277.41గా నమోదైంది. కేవలం 20 బంతుల్లోనే తన అర్థశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది భారత అండర్ 19 క్రికెట్‌లో రిషబ్ పంత్ (18 బంతుల్లో) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన అర్థశతకం. తన 86 పరుగులలో 78 పరుగులు బౌండరీలు, సిక్సర్ల రూపంలోనే వచ్చాయి. ఇది అతని విధ్వంసకర బ్యాటింగ్‌కు నిదర్శనం. ఇంగ్లాండ్‌పై కొట్టిన 9 సిక్సర్లతో, వైభవ్ సూర్యవంశీ అండర్ 19 వన్డేలలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు మన్‌దీప్ సింగ్ (8 సిక్సర్లు) పేరిట ఉండేది. 20 బంతుల్లోనే అర్థశతకం సాధించి, భారత అండర్ 19 క్రికెట్‌లో రిషబ్ పంత్ తర్వాత రెండో వేగవంతమైన అర్థశతకకారిగా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 179 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. అతని ప్రస్తుత సిరీస్ స్ట్రైక్ రేట్ 213.09. మిగిలిన ఏ భారత అండర్ 19 బ్యాట్స్‌మెన్ కూడా సిక్సర్ల సంఖ్యలో లేదా స్ట్రైక్ రేట్‌లో వైభవ్ సూర్యవంశీకి దరిదాపుల్లో కూడా లేరు. అతని దూకుడైన ఆటతీరు, బౌండరీలు కొట్టే సామర్థ్యం, ముఖ్యంగా సిక్సర్లతో స్కోరు వేగాన్ని పెంచడం అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతోంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. అతని అసాధారణ బ్యాటింగ్ సామర్థ్యం, సిక్సర్లు కొట్టే నైపుణ్యం చూస్తుంటే, అతను త్వరలోనే సీనియర్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# అన్ని తానై..

## శుభమన్ గిల్ డబుల్ సెంచరీ



- బద్దలైన అనేక రికార్డులు
- 311 బంతుల్లో ద్విశతకం పూర్తి
- ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో భారత్ భారీ స్కోరు
- గిల్ డబుల్ సెంచరీతో చారిత్రక ఇన్నింగ్స్

ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులకు ఆలౌటై, మ్యాచ్‌పై బలమైన పట్టు సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269బీ 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుతమైన డబుల్ సెంచరీతో జట్టును నడిపించి, బ్యాటింగ్ శక్తిని ప్రపంచానికి చాటాడు. ఈ ఇన్నింగ్స్‌తో గిల్ అనేక చారిత్రక రికార్డులను నమోదు చేసి, భారత క్రికెట్‌లో కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. భారత జట్టు రెండో రోజు 310/5 స్కోర్‌తో ఆటను ప్రారంభించి, గిల్ నాయకత్వంలో భారీ స్కోరు దిశగా సాగింది. రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87) అర్థశతకాలతో కీలక సహకారం అందించారు. వాషింగ్టన్ సుందర్ (26ిి) మరియు ఇతర బ్యాటర్లు గిల్‌కు మద్దతుగా నిలిచారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ రెండు వికెట్లు, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్, జోష్ టంగ్, బ్రైడన్ కార్స్ తలో వికెట్ సాధించారు. అయినప్పటికీ, భారత బ్యాటింగ్ లైనప్ ఇంగ్లండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని, మ్యాచ్‌పై ఆధిపత్యం చెలాయించింది. శుభ్‌మన్ గిల్ యొక్క 269 పరుగుల ఇన్నింగ్స్ కేవలం ఒక బ్యాట్స్‌మన్ ప్రదర్శనగా కాక, నాయకుడిగా అతని సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఒత్తిడిలో సంయమనంతో ఆడటం, జట్టును సమర్థవంతంగా నడిపించడం ద్వారా గిల్, భారత క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. ఈ భారీ స్కోరు భారత జట్టును మ్యాచ్‌లో బలమైన స్థితిలో నిలిపి, ఇంగ్లండ్ బౌలర్లపై ఒత్తిడి పెంచింది. గిల్ యొక్క ఈ ఇన్నింగ్స్ యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది మరియు భారత క్రికెట్ భవిష్యత్తు గురించి ఆశాజనక చిత్రాన్ని ఆవిష్కరిస్తుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఈ ఊపును కొనసాగిస్తే, సిరీస్‌లో ఆధిపత్యం సాధించే అవకాశం పుష్కలంగా ఉంది.

శుభ్‌మన్ గిల్ తన తొలి టెస్ట్ డబుల్ సెంచరీని (311 బంతుల్లో 200) సాధించి, 387 బంతుల్లో 269 పరుగులతో ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని సంయమనం, సాంకేతిక నైపుణ్యం, మరియు ఒత్తిడిలో ఆటతీరు అతన్ని భారత క్రికెట్ యొక్క భవిష్యత్ నాయకుడిగా నిలబెట్టాయి. గిల్ ఇంగ్లండ్‌లో డబుల్ సెంచరీ సాధించిన తొలి భారత కెప్టెన్‌గా, అలాగే సెనా దేశాల్లో (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజీలాండ్, ఆస్ట్రేలియా) ఈ ఘనత సాధించిన మొదటి ఆసియా కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. అంతేకాక, ఇంగ్లండ్‌పై ధర్మశాల (2024), హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్ (2025)లో వరుసగా సెంచరీలు సాధించి, మొహమ్మద్ అజహరుద్దీన్, దిలీప్ వెంగ్సర్కర్, రాహుల్ ద్రవిడ్‌ల సరసన చేరాడు. 25 ఏళ్లలోపు ఏడు టెస్ట్ సెంచరీలతో వీరేంద్ర సెహ్వాగ్, రవి శాస్త్రిలతో సమానంగా రెండో స్థానంలో నిలిచాడు, సచిన్ టెండూల్కర్ (19 సెంచరీలు) అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో సెంచరీ సాధించిన రెండవ భారత కెప్టెన్‌గా (విరాట్ కోహ్లీ, 2018 తర్వాత) గుర్తింపు పొందాడు.

### జైస్వాల్ సెంచరీ మిస్..



భారత ఓపెనర్ యశస్వి జైశ్వాల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మరోసారి అద్భుతంగా రాణించాడు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా తరపున జైశ్వాల్ కేవలం 107 బంతుల్లో 13 ఫోర్లతో 87 పరుగులు చేసి అదరగొట్టాడు. అయితే, చిన్న తేడాతో తను ఓ పెద్ద రికార్డును మిస్ చేసుకున్నాడు. యశస్వి జైశ్వాల్ 2000 టెస్ట్ పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కేవలం 10 పరుగుల దూరంలో ఆగిపోయాడు. ఒకవేళ ఈ మ్యాచ్‌లో అతను ఆ మార్క్‌ను దాటి ఉంటే, అత్యంత వేగంగా 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసిన భారత ఆటగాడిగా హిస్టరీ క్రియేట్ చేసి ఉండేవాడు.ప్రస్తుతం జైశ్వాల్ తన కెరీర్లో తన 39వ టెస్ట్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లలో తన ఎంట్రీ టెస్టుల్లోనే సెంచరీలను సాధించాడు.యశస్వి జైశ్వాల్‌కు ఇంగ్లాండ్‌పై ఆడడం బాగా నచ్చినట్లుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత, రెండో టెస్టులో ఏకంగా 87 పరుగులు చేశాడు. గతేడాది ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించినప్పుడు కూడా జైశ్వాల్ ఆ సిరీస్‌లో అద్భుతంగా ఆడి, ఐదు మ్యాచ్‌లలో రెండు డబుల్ సెంచరీలు బాదాడు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ బ్యాట్‌తో మరోసారి ఆకట్టుకున్నప్పటికీ, సెంచరీని చాలా తక్కువ తేడాతో మిస్ చేసుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో 87 పరుగుల వద్ద ఔటయ్యాడు.కేఎల్ రాహుల్‌తో కలిసి ఓపెనింగ్ బ్యాటింగ్‌కు వచ్చిన జైశ్వాల్, రాహుల్ కేవలం 2 పరుగులకే క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడంతో బాధ్యతను తన భుజాల మీద వేసుకున్నాడు. స్కోరు 15 పరుగుల వద్ద రాహుల్ ఔటైనప్పటికీ, జైశ్వాల్ ఎటువంటి ఆందోళన లేకుండా ఆడాడు.తను మొదట కరుణ్ నాయర్‌తో, ఆపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కీలక పార్టనర్ షిప్ బిల్డ్ చేశాడు. భారత్‌ను మంచి స్థితికి చేర్చాడు. జైశ్వాల్ దూకుడు ఆటతీరు ఇంగ్లాండ్ బౌలర్లను కలవరపెట్టింది. అయితే, 46వ ఓవర్‌లో స్టోక్స్ స్వయంగా బౌలింగ్‌కు వచ్చి మొదటి బంతికే వికెట్ తీశాడు. అతని మొదటి డెలివరీకే జైశ్వాల్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. జైశ్వాల్ 107 బంతుల్లో చేసిన 87 పరుగుల ఇన్నింగ్స్‌లో 13 బౌండరీలు ఉన్నాయి. డే 1లో భారత్ మంచి స్కోరు సాధించడంలో జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు.

## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా

రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో 100 వికెట్ల తో పాటు 2000 పరుగులు చేసిన ఏకైక ఆటగాడి గా రవీంద్ర జడేజా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్స న్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా జడేజా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో జడేజా తృటిలో శతకాన్ని చేజార్చుకు న్నాడు. 137 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 89 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని అందించా డు. ఈ క్రమంలో డబ్ల్యూటీసీలో 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 2021లో డబ్ల్యూటీసీ ప్రారంభమవ్వగా.. ఇప్పటి వరకు 41 మ్యాచ్‌లు ఆడిన జడేజా 25.92 సగటుతో 132 వికెట్లు తీయడంతో పాటు 2000 ప్లస్ రన్స్ చేశాడు. మరే ఆటగాడు కూడా ఈ ఫీట్ సాధించలేదు. డబ్ల్యూటీసీలో జడేజా ఇప్పటి వరకు మూడు సెంచరీలు చేశాడు. బౌలింగ్‌లో ఆరు సార్లు 5-వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో సెంచరీ దిశగా సాగిన జడేజాను జోష్ టంగ్ షార్ట్ పిచ్ డెలివరీతో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ లంచ్ బ్రేక్ సమయానికి 6 వికెట్లకు 419 పరుగులు చేసింది. క్రీజులో శు భ్‌మన్ గిల్(168 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(1 బ్యాటింగ్) ఉన్నారు. తొలి సెషన్‌లో భారత్ 25 ఓవర్లు ఆడి ఒకే ఒక్క వికెట్ కోల్పోయి 109 పరుగులు చేసింది.

## డోనోవన్ ఫెరీరా సునామీ ఇన్నింగ్స్



మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఈ టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుపై టెక్సాస్ సూపర్ కింగ్స్ 43 పరుగుల తేడాతో విజయభేరి మోగించింది. వాషింగ్టన్ ఫ్రీడమ్-టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య వర్షం కారణంగా మ్యాచ్‌ను 5 ఓవర్లకు కుదించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు 5 వికెట్ల నష్టానికి 87 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు 5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 44 పరుగులే చేయగలిగింది.టెక్సాస్ సూపర్ కింగ్స్ ఓపెనర్లు మార్కస్ స్టొయినీస్(2), డార్లీ మిచెల్(6 రిటైర్డ్ హర్ట్) నిరాశపరిచినప్పటికీ.. శుభమ్ రంజనే(14 బంతుల్లో 39ిి), డోనోవన్ ఫెరీరా( 9 బంతుల్లో 37ిి) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. దక్షిణాఫ్రికాకు చెందిన డోనోవన్ ఫెరీరా.. ఆఖరి ఓవర్ వేసిన మిచెల్ ఓవెన్ బౌలింగ్‌లో 4 సిక్సర్లు, 2 డబుల్స్ సాయంతో ఏకంగా 28 రన్స్ బాదాడు. డోనోవన్ విధ్వంసకర బ్యాటింగ్ కు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. కాగా వాషింగ్టన్ ఫ్రీడమ్ బౌలర్లలో ఓ వికెట్ సాధించాడు. అంతకు ముందు 4వ ఓవర్లోనూ టెక్సాస్ కు 25 పరుగులు వచ్చాయి. తొలి 3 ఓవర్లలో 34 పరుగులు ఇచ్చిన వాషింగ్టన్ ఫ్రీడమ్.. చివరి 2 ఓవర్లలో ఏకంగా 54 పరుగులు సమర్పించుకుంది. అనంతరం 88 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు నిర్ణీత 5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 44 పరుగులు మాత్రమే చేయగలిగింది. వాషింగ్టన్ బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్(18) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టెక్సాస్ సూపర్ కింగ్స్ బౌలర్లలో బర్గర్ 2, అకిల్ హుసేన్, నూర్ అహ్మద్ తలో వికెట్ సాధించారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే ఈ రెండు జట్లు తమ ప్లే ఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకున్నాయి.

## లోన్ బీమా, ప్రమాద బీమా ద్వారా మహిళా సంఘాలకు కోటి 39 లక్షలు

- ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల చోప్పున బీమా చెల్లింపు
- సహజ మరణాలు పొందిన 85 మంది మహిళల రుణాల క్రింద రూ. 79 లక్షల 96 వేల 861 చెల్లింపు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,జూల్కె 03(జనంసాక్షి) :
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 91 మహిళలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల క్లెయిమ్ చెల్లించడం జరిగిందని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక మహిళా సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ లోన్ బీమా-ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తుందని అన్నారు.మహిళా సంఘాల్లోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమా పథకం కింద నామినీకు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు.స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సహజంగా మరణిస్తే గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు ఆ రుణాలు చెల్లించేలా లోన్ బీమా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో ఒకవేళ మహిళ కు శాశ్వత అంగవైకల్యం 50 శాతం పైగా ఏర్పడితే 5 లక్షల రూపాయల వరకు బీమా వస్తుందని కలెక్టర్ తెలిపారు.మహిళా సభ్యుల సహజ మరణాలు మంథని నియోజకవర్గం పరిధిలో 18, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 42, రామగుండం నియోజకవర్గ పరిధిలో 16, ధర్మారం మండల పరిధిలో 7 జరిగాయని, ప్రమాదవశాత్తు మరణాలు మంథనిలో 1, పెద్దపల్లిలో 4, రామగుండంలో 1 జరిగాయని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు రుణాలు తీసుకున్న 85 మంది మహిళలు సహజంగా మరణిస్తే లోన్ బీమా కింద వారి రుణాలు 79 లక్షల 96 వేల 861 రూపాయలను బీమా సొమ్ముతో చెల్లించామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల రూపాయల చోప్పున మొత్తం 60 లక్షల రూపాయలు బీమా సొమ్ము చెల్లించామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సహజ ప్రమాదవశాత్తు మరణాలు కలిపి 91 మంది మహిళ సంఘ సభ్యులు మరణిస్తే వారికి లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

**క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా పని చేయాలి**

క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోహిణి ఫౌండేషన్ ద్వారా 10 గ్రామాలలో పర్యటించి 2 వేలకు పైగా ప్రజలను క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని అన్నారు. ప్రజల అలవాట్ల ఆధారంగా పరీక్షలు నిర్వహించి 104 మందికి క్యాన్సర్ గుర్తించామని, వీరిలో 90 మంది స్టేజి 3, స్టేజి 4 దశలో ఉన్నారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ వల్నరబుల్ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు చేయాలని అన్నారు. జిల్లాలో 8 లక్షల జనాభా ఉందని, 5 వేల వరకు క్యాన్సర్ కేసులు ఉండే ఆస్కారం ఉంటుందని, వీరికి ఎటువంటి చికిత్స అందించాలి, గుర్తింపు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.







## పచ్చని చెట్లు.. ప్రగతికి అడ్డు.. నిర్దాక్షణంగా నరికివేత

- ప్రాణ వాయువు నిచ్చే చెట్టులపై గోడలి వేటు.. మొదళ్ల వరకు నరికివేత
- లక్షల రూపాయలు పెట్టి పెంచిన చెట్లు నేల పాలు.
- 12 సంవత్సరాలుగా పెంచిన చెట్లను విద్యుత్ సిబ్బంది నరికివేత.. పక్ృతి ప్రేమికుల కన్నెర్ర

మర్రిగూడ, జులై 3 ( జనం సాక్షి ) :
మాల్ నుండి మర్రిగూడ కు వెళ్లే ప్రధాన రహదారి వెంట రోడ్డుకు ఇరువైపులా 12 సంవత్సరాలుగా పెంచుతున్న చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది నిర్దాక్షణంగా నరికివేత పై ప్రకృతి ప్రేమికుల కన్నెర్ర చేశారు,ప్రాణ వాయువు నిచ్చే చెట్లను మొదలు వరకు నరికివేత పై మండల వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, 2013లో అటవీ శాఖ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మొక్కలను పెంచారు, చెట్లు ఏపుగా పెరిగి రోడ్డుకు ఇరువైపులా పచ్చదనంతో ఎంతో ఆహ్లాదకరంగా మారాయి, వాటి నీడన ఎన్నో జీవాలు సేద తీరుతున్నాయి, విద్యుత్ శాఖ సిబ్బంది నిర్దాక్షణంగా నరసింహపురం గేట్ నుండి యరగండ్లపల్లి పత్తి మిల్లు వరకు ఏపుగా పెరిగిన 20 నుండి 30 చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ శాఖ సిబ్బంది చెట్లను మొదళ్ల వరకు నరికి వేశారు, 12 సంవత్సరాల క్రితం మొక్కలు నాటి వాటి సంరక్షణకు నీటి తడుపులు, కంచె పెట్టడానికి లక్షలాది రూపాయలు ఖర్చుచేశారు. తారురోడ్డుకి ఇరువైపులా సుమారు 100 ల సంఖ్యలో చెట్లు ఉన్నాయి. దీంతో పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. అయితే చెట్ల కొమ్మలకు విద్యుత్ తీగలకు తగిలి తరచూ గా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని విద్యుత్‌శాఖ అధికారులు చెట్లను మొదళ్ల వరకు నరికివేశారు. ప్రభుత్వ నిధులతో విద్యుత్ స్తంభాల కింద మొక్కలు వేయడం ఎందుకు, వాటిని నరికివేయడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఇలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి వేయడం పై విద్యుత్ శాఖ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పెద్దపల్లి - మంథనిని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై లోతుగా గుంతలు

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- రాఘవపూర్ ఇటుక బట్టీల ప్రాంతంలో ఓవర్ లోడుతో కుంగిన రోడ్డు
- ప్రజా ప్రతినిధులు,రోడ్డు రవాణా శాఖ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పలువురు వాహనదారుల విజ్ఞప్తి



పెద్దపల్లి,జూలై 03(జనంసాక్షి) :
పెద్దపల్లి నుండి మంతిని వెళ్ళే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన లోతుగా గుంతలు పడి ద్విచక్ర వాహన దారు లకు, కార్లకు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. రాత్రి వేళల్లో కానరాక ద్విచక్ర వాహన దారులు అకస్మాత్తుగా గుంతలోపడే అవకాశాలు లేకపోలేదు. రెండు దశాబ్దాల క్రితం అప్పటి పార్లమెంటు సభ్యురాలు చెల్లిమల సుగుణ కుమారి చొరవతో అప్పటి కేంద్ర ప్రభుత్వ నిధులతో మంతిని ఫ్లైఓవర్ నిర్మించబడ్డది.ఈ ఫ్లైఓవర్‌తో నిర్మాణంతో ప్రయాణికులకు కష్టాలు తొలగి పోయాయి. కానీ రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో లారీలు ఇసుక రవాణా చేస్తూ ఓవర్ లోడ్ తో ప్రధాన రహదారి కుంగిపోయి, టైర్ల అచ్చులలో బైకులు వెళ్లే క్రమంలో స్కిడ్ అయి రొంపికుంటకు చెందిన ఓ వ్యక్తి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే ఇటుక బట్టిల నుండి వెళ్లే లారీలు కూడా అధిక లోడుతో వెళ్లడం ద్వారా రోడ్డు గుంతలయితున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు, చేపట్టి గుంతలు లేకుం డా చేయాలని, గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## పాకిస్థాన్ జట్టు భారత్‌కు రావొచ్చు

### భారత క్రీడా మంత్రిత్వ శాఖ వెల్లడి

2025 ఆసియా హాకీ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. ఈ టోర్నమెంట్‌లో ఆగస్టు 27న ప్రారంభమై సెప్టెంబర్ 7న ముగుస్తుంది. భారత్‌లోని బిహార్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. అయితే ఇటీవల భారత్- పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ హాకీ జట్టు ఇక్కడికి రావడంపై కొద్దిరోజులు గా సందిగ్ధత నెలకొంది. దీనిపై భారత క్రీడా మంత్రిత్వ శాఖ గురువారం కీలక అప్డేట్ ఇచ్చింది.ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని తాజాగా పేర్కొంది. ఈ విషయంలో పాకిస్థాన్ హాకీ జట్టు భారత్‌కు రావడంపై షరతులు లేవని తెలిపింది. 'భారత్‌లో ఏ టోర్నమెంట్‌లోనైనా ఆడేందుకు ఏ జట్టుకు కూడా మేం వ్యతిరేకం కాదు. కానీ, ద్వైపాక్షిక సిరీస్‌ల్లో మాత్రం మా వైఖరి వేరుగా ఉంటుంది' అని క్రీడా మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు మీడియాతో చెప్పారు. కాగా ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా రిలీజ్ కావాల్సి ఉంది.

# అంగన్వాడీల బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ సిద్ధం

### అంగన్వాడీ సేవల్లో ఎస్‌హెచ్‌జీలకు భాగస్వామ్యం

### మందుకు వచ్చే స్వచ్ఛంధ సంస్థకూ అవకాశం

### త్వరలో సరికొత్త బాలామృతం

### మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూలై 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంగన్వాడీల బలోపేతం పై మహిళా శిశు సంక్షేమ శాఖ దృష్టి సారించింది. చిన్నారుల్లో పోషకాహరాన్ని మెరుగు పరిచేందుకు మహిళా స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థల సహకారాన్నితీసుకోవాలని నిర్ణయించింది. మహిళా శిశు సంక్షేమ శాపై రాష్ట్ర సచివాలయంలో ఆ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా అంగన్వాడి కేంద్రాల బలోపేతం, పోషకార మిషన్, ఉద్యోగ ఖాళీల భర్తీ, కారుణ్య నియమకాలు, అంగన్వాడి సేవల్లో మహిళా స్వయం సహయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలకు భాగస్వామ్యం, చిన్నారుల పోషకాహార మెరుగుదల కోసం అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడీలను బలోపేతం చేసే దిశలో పలు కీలక సూచనలు చేశారు. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను తక్షణం సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాల్లోకి మార్చాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని నూతన అంగన్వాడీ భవనాల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. వీలనైంత త్వరగా అంగన్వాడీ సెంటర్లను అందుబాటులోకి తెచ్చేందుకు మొబైల్‌అంగన్వాడీ , కంటేనర్ అంగన్వాడీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటికి సంబంధించి వెంటనే నిపుణులతో చర్చించి డిజైన్ ను సిద్దం చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకునేందుకు అన్ లైన్ పోర్టల్ ను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇక అంగన్వాడీ చిన్నారుల్లో పోషకాహర లోపాన్ని తగ్గించే విధంగా కార్యచరణ సిద్దం చేయాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారి చేశారు. చిన్నారుల్లో పోషకాహర మెరుగుదల పరిశీలించేందుకు ప్రోగ్రెస్ రిపోర్ట్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని పారదోలేందుకు...వారికి అందించే ఆహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా వంద రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సుప్రీం కోర్టు కేసు నేపథ్యంలో అంగన్వాడీల్లో ఖాళీల భర్తి, కారుణ్య నియామకాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే బాలామృతంలో పలు మార్పులు చేశారు. నిపుణుల సిఫార్సు మేరకు పంచదార లేకుండా సరికొత్త బాలమృతం ను టీజీ ఫుడ్స్ సిద్దం చేయగా మంత్రి సీతక్క రుచి చూసి పలు సూచనలు చేశారు. పిల్లలకు తిపి అనుభూతి కలిగించేలా కర్జూరా పౌడర్ ను మిక్స్ చేయాలని సూచించారు. త్వరలో సరికొత్త బాలామృతంను పంపిణి చేస్తామన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అల్పాహారం కోసం కిచిడీ మిక్స్, ఉప్మా మిక్స్ లకు సిద్దం చేశారు. వేడి నీటిలో వేసి మరిగించగానే అల్పాహారం సిద్దమవుతోంది. కిచిడీ మిక్స్, ఉప్మా మిక్స్ లను టేస్ట్ చేసిన మంత్రి అందులో మార్పులు చేర్పులు సూచించారు మంత్రి సీతక్క. ఈ సమీక్ష సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సృజన, తెలంగాణ ఫుడ్స్ ఎం. డి. కే. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా రూ. కోటి ఆదాయం

అర్టీసీ అద్దె బస్సుల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు రూ. కోటి అర్జించాయి. ఇప్పటి వరకు 150 బస్సులను అర్టీసీకి మహిళా సంఘాలు అద్దె ప్రాతిపదికన అప్పగించాయి. ఒక్కో బస్సుకు ఆర్టీసీ నెలకు రూ.70 వేలు చెల్లిస్తోంది. అంటే ఒక్కో నెలకు మహిళ సంఘాలు రూ. కోటి అందుకోనున్నాయి. దీనికి సంబంధించి మొదటి నెల పేమెంట్ ను ఆర్టీసీ మహిళా సంఘాలకు చెల్లించింది. దీనికి సంబంధించిన చెక్కును ఆర్టీసీ యాజమాన్యం నుంచి సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కతో బేటీ అయిన దివ్యా దేవరాజన్, సెర్ప్ సిబ్బంది మంత్రి సీతక్కకు మిఠాయిలు తినిపించి తమ సంతోషయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సెర్ప్ సీఈఓ ను, సిబ్బందిని, మహిళా సంఘాలను అభినందించారు. ఆర్టీసీ లో మహిళా సంఘాల చే అద్బె బస్సులకు అవకాశం కల్పించి నెలకు రూ. కోటి ఆదాయాన్ని అర్జించేలా సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా భవనలో ఈ నెల 5న ప్రజా భవన్ లో జరిగే ఆర్టీసీ బస్సు ఓనర్లుగా ఉన్న మహిళా సంఘాలకు చెక్కుల పంపిణి కార్యక్రమానికి హజరు కావాలని ఆహ్వానించారు.



## అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం

### దుండగుల కాల్పుల్లో నలగురు హతం

**న్యూయార్క్, జులై 3 (జనంసాక్షి) :** అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం రేగింది. బుధవారం చికాగోలోని రివర్ నార్త్ ప్రాంతంలోగల ఆర్టిస్ లాంజ్ అనే నైట్ క్లబ్ వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా సుమారు 14 మంది గాయపడ్డారు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో వాహనంలో క్లబ్ ముందు నుంచి వెళ్లిన కొందరు అక్కడున్న జనాలపై కాల్పులు జరిపి పారిపోయారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్టు చికాగో పోలీసులు ధ్రువీకరించారు. సుమారు 25 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకులు, మరో ఇద్దరు యువతు లు మృతిచెందినట్టు తెలిపారు. గాయపడ్డ వారిని వెంటనే ఆసుప త్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అన్నారు. అనుమానితుల సమాచారం తెలిసిన వారు వెంటనే తమను సంప్రదించాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక కాల్పులకు కారణమేంటో కూడా ఇంకా తెలియ రాలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకునేందుకు పోలీసులు ఘటనాస్థలం సమీ పంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనాల ఆధారంగా ఘటన మూలా లను తెలుసుకు నేందుకు ప్రయత్ని స్తున్నారు. ఇక నైట్‌లైఫ్‌కు ప్రసిద్ధి గాంచిన రివర్ నార్త్ ప్రాంతంలో తాజా కాల్పుల ఘటన కలకలానికి దారి తీసింది. నగరంలో పెరుగు తున్న గన్ కల్చర్‌పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు



**హైదరాబాద్, జులై 3 (జనంసాక్షి) :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించ బోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## చేపల వేటలో విషాదం

### యువకుడిని లాక్కెళ్లిన భారీ చేప

**అనకాపల్లి, జూలై3 (జనంసాక్షి) :** చేపల వేట విషాదం మిగిల్చింది. భారీ చేప ఒకటి యువకుడిని లాక్కెళ్లింది. దీంతో అతడి కోసం గాలించినా లాభం లేకుండా పోయింది. నసముద్రంలో చేపలవేటకు వెళ్లిన ఆ యువకుడు భారీ చేపను చేజిక్కించుకునే యత్నంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన చోడపల్లి యర్రయ్య (26).. ఆయన తమ్ముడు కొర్లయ్య, వాసుపల్లి యల్లాజి, గనగళ్ల అప్పలరాజులు బుధవారం తెల్లవారుజామున సముద్రంలో చేపలవేటకు వెళ్లారు. తీరానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. గేలానికి సుమారు 100 కిలోల బరువుండే కొమ్ముకోనాం చేప చిక్కింది. దాన్ని యర్రయ్య తాడుతో బోటులోకి లాగే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో చేప యర్రయ్యను బలంగా నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. కళ్లముందే యర్రయ్య గల్లంతు కావడంతో కన్నీటిపర్యంతమైన ఆయన సోదరుడు కొర్లయ్య గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు పడవల్లో సాయంత్రం వరకు గాలించినా యువకుడి ఆచూకీ తెలియరాలేదు. దీంతో పూడిమడక గ్రామంలో విషాదం నెలకొంది. తల్లి కోదండమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.

# చిత్రాల పైరసీతో భారీ బిజినెస్

### కేటుగాడిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు



**హైదరాబాద్, జులై 3 (జనంసాక్షి) :** టాలీవుడ్‌లో విడుదలైన పలు భారీ చిత్రాలను పైరసీ చేసి.. వాటి ద్వారా భారీగా నగదు దండుకుంటున్న కిరణ్ కుమార్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి భారీగా పైరసీ సినిమా ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కిరణ్ కుమార్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు విచారిస్తున్నారు. టాలీవుడ్‌లో దాదాపు 40 పెద్ద సినిమాలను అతడు పైరసీ చేసినట్లు గుర్తించారు. ఈ సినిమాలను హెచ్‌డీ ప్రింట్ రూపంలో పైరసీ చేసి విక్రయించినట్లు కనుగొన్నారు. ఈ భారీ చిత్రాలను పైరసీ చేయడం వల్ల టాలీవుడ్ పరిశ్రమకు రూ. 3,700 కోట్లు నష్టం వాటిల్లిందని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. మరోవైపు కామ్ కార్డ్ ద్వారా సినిమాలను పైరసీ చేసినట్లు పోలీసుల ఎదుట కిరణ్ కుమార్ ఒప్పుకున్నాడు. సినిమా థియేటర్లలోనే పైరసీ చేసి వాటిని అతడు మాఫియాకి విక్రయించేవాడు. వన్ తమిళ్ ఎమ్‌వీ సంస్థకు ఈ పైరసీ సినిమాలను అతడు విక్రయించాడు. ఇలా ఒక్కొక్క సినిమాకి అతడు 400 క్రిప్టో కరెన్సీని తీసుకున్నాడు. స్ప్రింటోతోపాటు బిట్ కాయిన్స్ రూపంలో వారి నుంచి కిరణ్ కుమార్ నగదు వసూల్ చేశారు. బిట్ కాయన్స్, క్రిప్టో రూపంలో వచ్చిన నగదును గూగుల్ పే ద్వారా ఇండియన్ కరెన్సీకి అతడు మార్చుకున్నట్లు విచారణలో సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇటీవల విడుదలైన కన్నప్ప, పెళ్లికాని ప్రసాద్, గేమ్ చేంజర్, రాజధాని సినిమాలకు చెందిన ఫైల్స్‌ను కిరణ్ కుమార్ నుంచి సైబర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ థియేటర్లలోనే కామ్ కార్డు ద్వారా కిరణ్ ఈ సినిమాలు రికార్డింగ్ చేసినట్లు సైబర్ పోలీసులు గుర్తించారు. ఏడాదిన్నర కాలంలో దాదాపు 40 పెద్దపెద్ద సినిమాలను పైరసీ చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. వాటిల్లో తెలుగు, తమిళ సినిమాలు ఉన్నాయి. ఇప్పటివరకూ 65 సినిమాలను రికార్డు చేసినట్లు కిరణ్ కుమార్ పేర్కొన్నారు. వన్ తమిళ్‌బ్లాస్టర్, వన్ తమిళ్‌ఎమ్‌వీ, 5 మూవీరూల్జ్, వెబ్ సైట్లకు ఈ పైరసీ సినిమాలను విక్రయించినట్లు తెలుస్తోంది. తండేల్, సింగిల్, కిస్మత్ (హిందీ), రోమాంటిక్, గేమ్ ఆన్, పెళ్లి కానీ ప్రసాద్, రాజధాని ఫైల్స్, ప్రతిరోజు పండుగే చిత్రాలు అతడు పైరసీ చేసిన జాబితాలో ఉన్నాయి. సినిమా హాళ్లకు వెళ్లి అనువైన చోట టిక్కెట్ బుకింగ్ చేసుకుని పైరసీకి ప్లాన్ చేసాడని గుర్తించారు.

## పైరసీపై కఠిన చర్యలు

### ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు

### సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి కృషి

### ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్, జులై 3 (జనంసాక్షి) :** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆన్‌లైన్ అనుమతుల ప్రొసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్బంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## జనరేటర్ పొగతో ఊపిరాడక తండ్రీకుమారుల మృతి

**చెన్నై, జూలై3 (జనంసాక్షి) :** స్థానిక పుళల్ సమీపంలోని కదిర్‌వేడులో జనరేటర్ పొగ కారణంగా ఊపిరాడక ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. కదిర్‌వేడు బ్రిటానియా నగర్ 10వ వీధిలోని గంగా అవెన్యూ జంక్షన్ ప్రాంతంలో సెల్వరాజ్ (57) నివసిస్తున్నాడు. మాధవరంలో ట్రాన్స్‌పోర్ట్ సంస్థలో పనిచేస్తున్న సెల్వరాజ్, రెండేళ్లుగా అద్దింట్లో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య మాల, ఇదయ (16) అనే కుమార్తె, సుమన్‌రాజ్ (15), గోకుల్ రాజ్ (13) అనే ఇద్దరు కుమారులున్నారు. మంగళవారం రాత్రిసెల్వరాజ్, ఆయన కుమారులు సుమన్‌రాజ్, గోకుల్‌రాజ్ ఒక గదిలోను, మాల, కుమార్తె ఇదయా మరొక గదిలో నిద్రపోయారు. బుధవారం ఉదయం చాలాసేపటివరకూ సెల్వరాజ్ గది నుండి ఎలాంటి అలికిడి వినకపోవడంతో ఆయన భార్య చుట్టుపక్కల వారి సాయంతో గది తలుపులు పగులగొట్టి లోపలకు వెళ్ళింది. ఆ గదిలో సెల్వరాజ్, ఆయన కుమారులు నోటిలో నురగలు కారుతూ శవాలుగా పడి ఉండటం చూసి దిగ్భ్రాంతి చెందారు.

## పీఏసీఎస్‌లో కలెక్టర్ తనిఖీ



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఫెర్టిలైజర్ స్టాక్ను పరిశీలించారు. ఎరువులు ప్రస్తుతం నిలువ ఉన్న యూరియా, డీఏపీని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

## నైజీరియన్‌ను పట్టుకుని మత్తు పదార్థాల స్వాధీనం

**హైదరాబాద్, జూలై3 (జనంసాక్షి) :** మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా ఆసిఫ్‌నగర్ లో భారీగా మత్తు పదార్థాలు బయటపడ్డాయి. సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు నైజీరియన్‌ను వెంబడించి పట్టుకుని అరెస్ట్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి పోలీసులు వెంబండించారు. ఆసిఫ్ నగర్ లోనీ ఓ అపార్ట్‌మెంట్ లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎస్‌ఓటీ పోలీసులు ఆసిఫ్ నగర్ లోని ఓ ప్లాట్ లో సోదాలు నిర్వహించిన పోలీసులు మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దొరికిన మత్తు పదార్థాలను టెస్టింగ్ కు తరలించారు. మారేడుపల్లి, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరిపై పలు కేసులు నమోదయ్యాయి. కేటుగాళ్లు కోర్టుకు హాజరవకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఉగ్రవాదులు అల్ ఉమ్మా సభ్యులు

### పేలుళ్ల కుట్రలకు ఉపయోగించే ఇఐడి స్వాధీనం

### ఉగ్రవాదులకు సహకరించిన వారిపై ఆరా

### కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడి



**రాయచోటి, జులై 3 (జనంసాక్షి) :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటుపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితులిద్దరూ 'అల్ ఉమ్మా' ఉగ్రవాదులని తెలిపారు. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు.ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను పోలీసు అధికారులతో కలిసి డీఐజీ వెల్లడించారు.'రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నాం. దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయి. 'అల్ ఉమ్మా' దక్షిణ భారత్‌లో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ. తమిళనాడు పోలీసుల వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. రాయచోటిలో నియామకాలు, శిక్షణ ఇచ్చినట్లు విచారణలో నిర్ధరణ కాలేదు. పేలుడు సామగ్రి ఎలా వచ్చిందనేదానిపై విచారణ చేపడుతున్నాం. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోరనడానికి ఇది నిదర్శనం. పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబసభ్యులకు తెలుసా? లేదా? అనేది అనుమానాస్పదంగా ఉంది. వారికి తెలిసే చేశారా? లేదా? అనేది విచారణలో తేలుతుంది. ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉంది' అని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు.. దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని వివరించారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. నిందితుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

### అండగా ఉంటామని హామీ



**అమరావతి, జూలై3 (జనంసాక్షి) :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్డు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జైలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జైల్లో ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370